జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 09 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 123 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:58 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము, ఫలితము: కార్యజయం , స్త్రీ సౌఖ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

## రాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

ఛత్తీస్‌గడ్ పర్యటనలో ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి విమర్శలు

రాయ్‌పూర్,జూలై8(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని ఓ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. రాష్ట్రపతి

మిగతా1 2లో..

## రాముడి జన్మస్థలం నేపాల్

శివుడూ.. విశ్వామిత్రుడు కూడా మావారే నేపాల్ ప్రధాని ఓలి వివాదస్పద వ్యాఖ్యలు

ఖాట్మండ్,జూలై8(ప్రజాజ్యోతి): శ్రీరాముడు నేపాల్ వాసి అని, ఇక్కడే పుట్టాడని ఆయన జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు

మిగతా 2లో..


# జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించండి

- సరిపడా యూరియా విడుదల చేయండి
- నడ్డా, పీయూష్ గోయల్‌లకు సీఎం విజ్ఞప్తి
- ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్ రెడ్డి
- పలువురు కేంద్రమంత్రులతో భేటీ



న్యూఢిల్లీ,జూలై8(ప్రజాజ్యోతి): న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ-అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన

మిగతా 2లో..



# కేటీఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కేటీఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో ఇళ్ల పట్టాల పంపిణీ



మహబూబాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ,

మిగతా 2లో..

## సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు



శ్రీశైలం,జూలై8(ప్రజాజ్యోతి): రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండిపోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. తన జీవితంలో ఇవాళ చాలా సంతోష కరమైన రోజు అని చంద్రబాబు అన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభపరిణా మమని చెప్పారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను సీఎం ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత నీటి వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అంతకుముందు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశా. రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు.

## శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం



హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు- పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ÷-లఫై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు- వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని-టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు-కు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

లీగల్ టీమ్‌తో హైకోర్టులో కొట్లాడాలి

రామచంద్రరావుకు రాజాసింగ్ సవాల్

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): తాను దమ్మీని కాదని బిజెపి కొత్త అధ్యక్షుడు రామచంద్రరావు నిరూపించుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. దమ్మీ కాదని నిరూపించుకునేందుకు రామ్ చందర్ రావుకు ఇది మంచి అవకాశమన్నారు. చెరువును ఆక్రమించి అక్బరుద్దీన్ కట్టిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని.. లీగల్ టీమ్ తో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసీ ఫాతిమా కాలేజ్ కూల్చేందుకు కొట్లాడాలని తెలిపారు. హైడ్రా వల్ల అనేక పేద కుటుంబాలు రోడ్ల పాలయ్యాయని.. పేదలకు ఒక న్యాయం, ఫాతిమా కాలేజ్ కు ఒక

మిగతా 2లో..

## భద్రాచలం ఇవో రమాదేవిపై ఏపీలో దాడి

భద్రాచలం,జూలై8(ప్రజాజ్యోతి): భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని

మిగతా 2లో..

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం

నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి..

నియామకాలు సొంతవారికి..

ప్రెస్‌క్లబ్ వద్ద కేటీఆర్ ఎద్దేవా



హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని

మిగతా 2లో..

## రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

42శాతం బిసి రిజర్వేషన్లపై కవిత

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బిసి బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర

మిగతా 12లో..



# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ



హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు. ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాహ్లేహ్

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌలిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా అమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

## దమ్ముంటే ఫాతిమా కాలేజీపై చర్యకు దిగు

మొదటిపేజీ తరువాయి..

న్యాయమా? అని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫాతిమా కాలేజ్ కూల్చడానికి ధైర్యం చాలడం లేదా అని నిలదీశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు- వెల్లడించారు. తన రాజీనామా లేఖను పూర్వ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు- తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ గతంలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

## భద్రాచలం ఇవో రమాదేవిపై ఏపీలో దాడి

మొదటిపేజీ తరువాయి..

పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు- ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు.

# జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించండి

మొదటిపేజీ తరువాయి..

అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు.

ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## రాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

మొదటిపేజీ తరువాయి..

ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించారు. ఈ అంశంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో జరిగిన ప్రసంగానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో ఖర్గే రాష్ట్రపతిని 'ముర్మా జీ' అని ఉచ్చరించారు. అయితే.. ఆయన వెంటనే సరిదిద్దుకుని 'ముర్ము' అని పలికారు. కొన్ని సెకన్ల తర్వాత.. మళ్ళీ మాజీ రాష్ట్రపతి పేరును తప్పుగా ఉచ్చరించారు. 'కోవింద్' ను 'కోవిడ్' అని పలికారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పెద్ద ఎత్తున చెట్ల నరికివేత అంశంపై మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఈ తప్పు చేశారు. బీజేపీ, దాని పారిశ్రామిక మిత్రులు భూమిని లాక్కుంటున్నారని ఆయన ఆరోపించారు.'మన నీరు, అడవి, భూమిని కాపాడుకోవాలి. మనం ఐక్యంగా ఉండాలి. వారు (బీజేపీ) (ద్రౌపది) ముర్మాను రాష్ట్రపతిగా, (రామ్ నాథ్) కోవిడ్ (కోవింద్)ను రాష్ట్రపతిగా చేశామని అంటున్నారు. కానీ మన వనరులను, మన అడవి, నీరు, భూమిని దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. నేడు, అదానీ, అంబానీ వంటి వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకుంటున్నారని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆయన చేసిన తప్పును మహిళా, దళిత, గిరిజన వ్యతిరేకి అని అభివర్ణించింది. బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముపై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించారు. మొత్తం గిరిజన సమాజం దీనిని ఖండిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌ను ఉద్దేశించి కూడా ఆయన కోవిడ్ లాంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముర్మా జీ అని, కోవింద్ జీని కోవిడ్ జీ అని పిలవడం కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల తీవ్ర ద్వేషాన్ని తెలియజేస్తుందని అన్నారు.

## రాముడి జన్మస్థలం నేపాల్

మొదటిపేజీ తరువాయి..

చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు. అలాగే భగవాన్ శంకర్, విశ్వామిత్ర మహర్షి కూడా ఇక్కడే పుట్టారని అన్నారు. అందుకు తగిన ఆధారాలు ఉన్నాయని అన్నారు. కాఠ్‌మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు. రాముడు పుట్టిన స్థలం నేపాల్‌లోనే ఉందని, అది ఇప్పటికీ అక్కడే ఉందన్నారు. దీన్ని తాము అంతగా ప్రచారం చేయలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. అది కొందరిని బాధిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ఈసందర్భంగా ఆయన శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది కాదని, వాల్మీకి రాసిన రామాయణంలోనే ఇది కూడా ఉందన్నారు. ఇక, గతంలోనూ ఓలి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలే చేశారు. 2020లో అయోధ్య తమ దేశంలోని చిత్వాన్‌లోని థోరిలో ఉందని పేర్కొన్నారు.

# కేటీఆర్ లెక్కలకు సమాధానం ఉంది

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే



మొదటిపేజీ తరువాయి..

సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చుని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు.

CHANGE OF NAME

I, PATHI PUSHPALEELA (Old Name), W/o: Sammi Reddy, R/o: 1-94, Gudeppad (V) Atmakur (M) Hanumakonda (D) - 506342 here by declare that I have changed my name in Aadar Card as PATHI VIJAYA (New Name), W/o: Sammi Reddy, R/o 1-94, Gudeppad (V), Atmakur (M) Hanumakonda (D) - 506342.

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఒ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు-వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక పక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్-నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు,

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా ఆహార నిర్వహణ కమిటీ: వికారాబాద్
సూపరింటెండెంట్ కార్యాలయం: జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్, వికారాబాద్

File No. 164/E1/SUPDT/VKB/2025 Dt: 04/07/2025

టెండర్ నోటిఫికేషన్

వికారాబాద్ జిల్లా యొక్క (1) డిస్ట్రిక్ట్ హాస్పిటల్ - తాండూర్ -200 (2) MCH హాస్పిటల్ - తాండూర్-150 (3) CHC మర్పల్లి (ఎస్‌సి) -30 (4) CHC-కొడంగల్-50 (5) CHC-పరిగి -30 హాస్పిటల్‌లోని ఇన్‌పేషెంట్స్‌కు డైట్ (G.O.M.S.No. - 34 HM & FW (c2) Dept. dt. 21/02/2022 ప్రకారం) సరఫరా చేయుటకు తాజా టెండర్లు పిలవాలని ప్రతిపాదించబడింది. కావున ఆసక్తిగల సంస్థలు కార్యాలయం వేళల్లో వికారాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్, TVVP, సూపరింటెండెంట్ వారి కార్యాలయం వద్ద టెండరు ఫారములు పొందుటకు **"మెడికల్ సూపరింటెండెంట్, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్, వికారాబాద్"** పేరున **రూ. 5000-00 (రూపాయలు ఐదువేలు మాత్రమే)** డిడి దాఖలు చేయవల్సిందిగా కోరబడుతున్నారు.

1. **టెండరు ఫారం అమ్మకం: 09-07-2025 నుండి 14-07-2025 వరకు** 2. దాఖలుకు ఆఖరి తేదీ: **15-07-2025 మ॥ 01:00** గం.లకు 3. **టెండర్లర్లు తెరిచే తేదీ:** జిల్లా కలెక్టర్, వికారాబాద్ జిల్లా కార్యాలయం వద్ద 16-07-2025న మ॥ 2.00 గం॥లకు. ఛైర్మన్ డిడిఎంసి/జాయింట్ కలెక్టర్, వికారాబాద్ జిల్లా వారు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఎప్పుడైనా తేదీలను మార్చడానికి/రద్దు చేయడానికి హక్కు కలిగి ఉన్నారు.

సం/-
**కన్వీనర్, DDMC**
సూపరింటెండెంట్, TVVVP
జిల్లా హెడ్ క్వార్టర్ హాస్పిటల్,
వికారాబాద్ జిల్లా

సం/-
**ఛైర్మన్, DDMC**
జాయింట్ కలెక్టర్, వికారాబాద్ జిల్లా

# చదువుతో సమాజంలో తగిన గుర్తింపు







బోథ్, జులై 8 (ప్రజా జ్యోతి) : విద్యార్థులు చదువుల పట్ల, సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో ఉండాలని, మన చుట్టూ జరుగుతున్న సంఘటనల పట్ల కనీస అవగాహన అవసరమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో మంగళవారం అమ్మ ఆరోగ్య పాఠశాల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు సాదర స్వాగతం పలికి, విద్యార్థులు తయారుచేసిన పుష్ప గుచ్ఛాలను అందించి కలెక్టర్ అధికారులను స్వాగతించారు, అక్కడే ఉన్న భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వేసి నివాళులు అర్పించారు. ఈ

- ఆరోగ్య పాఠశాల భవితకు బాట శాల
- పరిశుభ్రత పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి
- పరిసరాలను పచ్చదనంతో నింపాలి
- వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి - ఆరోగ్యమే అన్నింటికీ మేలు
- శారీరక దృఢత్వంతో మానసిక ఆరోగ్యం
- చదవాలి సమాజాన్ని ఏలాలి
- విద్యార్థులు విజన్ తో ముందుకు సాగండి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక సంసిద్ధత, మానక ద్రవ్యాల విసర్జన, పౌష్టికాహారం తీసుకోవడం,సమయపాలన, పాటించడం వంటివి విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని, మనం ఆచరిస్తూ పక్క వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలో సుదీర్ఘ లక్ష్యాలను ఎన్నుకొని వాటికోసం ముందుకు సాగాలని, కళాశాలలో మరిన్ని అధునాతన సౌకర్యాలు కల్పించడానికి 70 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్న కలెక్టర్ తెలిపారు. అనంతరం కళాశాల పరిసరాలను, లైబ్రరీ, వైద్య సౌకర్యాలు, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగారెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ సంగీత, డి ఈ ఓ, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎంఈఓ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికే మబ్బున బొజ్జన్న అడుగు

- జన్నారం ప్రజలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే





ఖానాపూర్ జులై 8 (ప్రజాజ్యోతి) : గ్రామ సమస్యల పరిష్కారానికే బొజ్జన్న మబ్బున అడుగులని (మార్నింగ్ వాక్) మంగళవారం మబ్బుల జన్నారం గ్రామంలో ప్రజలతో ముచ్చటిస్తూ సమస్యలు తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రజల వద్దకు వెళ్లి వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు అందించేందుకు త్రాగునీటి బోర్లు వేశామని తెలిపారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇచ్చామని, ఇండ్లు రాని పేదలకు 2వ విడతలో ఇందిరమ్మ ఇండ్లను అందరికి అందేలా చేస్తామని అన్నారు. పేదలఅభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



రామకృష్ణాపూర్, జులై 08(ప్రజాజ్యోతి) : రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారని తెలిపారు. అపదలో ఫోన్ చేస్తే 108, 104 ప్రత్యక్షమవుతున్నాయంటే వైయస్ కారణమని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే వారధి మీసేవ, భూమలపై సమగ్ర సర్వే చేయించి తీసుకొచ్చిన ఆర్ఓఆర్ చట్టం ఇలాంటి ఎన్నో పథకాలను భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసి అమలు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నీటిపారుదలపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచి తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల వేణు, బుడిగ శ్రీనివాస్, గోపతి బానేష్, గోపురాజం, రామకృష్ణ, బోద్దుల ప్రేమ్ సాగర్, పసర కొండ కృష్ణ, గొల్ల మల్లేష్, రామ్ సాయి, రవీందర్, గూడ సత్తయ్య, లచ్చులు, మహిళా నాయకురాలు సునీత, కమల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బంజారు దొడ్డి ఏర్పాటు చేయండి...



బెజ్జూర్, జులై 8 (ప్రజాజ్యోతి) : బెజ్జూరు గ్రామపంచాయతీలో పశువులు పగలు రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా రోడ్లపైన తిరుగుతూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తూ పంట నష్టం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పశువులను నియంత్రించేందుకు బంజారు దొడ్డి ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ప్రజలు పంచాయతీ కార్యదర్శి వైకుంఠం కు వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కార్యదర్శి రైతులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సామల తిరుపతి. ముశీర్ఆలీ. నందారాం. శంకర్. హైమద్. మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ విగ్రహావిష్కరణ



దండేపల్లి, జులై 8 ప్రజాజ్యోతి: మండల ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నర్సాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్ అని గ్రామస్తులు కొనియాడారు. మంగళవారం లక్ష్మణ్ జయంతి సందర్భంగా నర్సాపూర్ లో మండల కాంగ్రెస్, భారాస నాయకులు, గ్రామ పెద్దలు ఆయన విగ్రహావిష్కరణ చేశారు. పలువురు మాట్లాడుతు గ్రామంలోని ప్రతి ఒక్కరూ లక్ష్మణ్‌ను కుటుంబ సభ్యుడిలా చూశారని అన్నారు. పార్టీలకతీతంగా ఎంతోమందికి సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. విబేధాలకు దూరంగా, అందరితో ఆత్మీయంగా ఉండే లక్ష్మణ్ చిన్న వయసులోనే మనల్ని విడిచి వెళ్లడం బాధకారమన్నారు. గ్రామ ప్రజల గుండెల్లో ఆయన నిలువెత్తు విగ్రహంలా ఉండిపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మేక రఘునాథరెడ్డి, న్యాయవాది గాండ్ల సత్యనారాయణ.ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నవీణ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముత్యాల శ్రీనివాస్. మున్నూరు కాపు మండల నాయకులు గాండ్ల సత్యనారాయణ కట్ట వెంకటేష్. లింగారెడ్డి, కుటుంబ సభ్యులు పూరెళ్ళ నాగన్న, సాయి, నరేష్, లక్ష్మణ్, నరసయ్య మరియు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టైగర్ కారిడార్ పేరిట జీవో నం 49 టైగర్ జోన్ రద్దు చేయలి...



బెజ్జూర్ జూలై 08 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రములోని ఆదివాసీ భవనంలో మంగళవారం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ టైగర్ కారిడార్ పేరిట జీవో నం 49 నీ రద్దు చేయలి ఈ సంధర్భంగా బెజ్జూర్ మండల ఆదివాసీ అధ్యక్షులు కొరేత తిరుపతి మాట్లడుతూ అడవిని నమ్ముకొని అడవినే దేవునిగా భావిస్తూ అడవి నీ కాపాడుకుంటూ వస్తున్న ఆదివాసిలను ఇబ్బందులకు గురి చేస్తున్నా అటవి శాఖ అధికారులూ, ఇప్పుడూ టైగర్ కారిడార్ పేరిట జీవో నం 49 నూ తీసుకొని రావటం ఇది చాల అన్యాయమని అన్నారు, చాల సందర్భాలలో పోడు భూముల విషయంలో అటవి శాఖ అధికారులు దౌర్జన్యాలు చేసినా ఘటనలు ఇప్పుడూ కూడా ఆ గాయాలు మనలేదని అలాంటిది ఇప్పుడు టైగర్ జోన్ తీసుకొచ్చి ఆదివాసి హక్కులను కాలరాసే విధంగ చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నో సందర్భాలలో ఆదివాసులకు అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టులు చేసినా దౌర్జన్యాలు అటవి శాఖ అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చొరవ తీసుకొని టైగర్ జోన్ రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం గౌరవ అధ్యక్షులు సిడం సక్కరం, ఆదివాసీ కోయ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా కన్వనర్ సోయం చిన్నన, బేజ్జూర్ మండల సర్ మెడి కొడప శంకర్, ఆదివాసి సంఘ నాయకులు, తుడుందేబ్బ నాయకులు, గొండ్వనా పంచాయితి రాయ్ సెంటర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులను తమ కట్టడిలో ఉంచుకోవాలి




రామకృష్ణాపూర్, జులై 08(ప్రజాజ్యోతి) : పట్టణంలో గల పశువుల యజమానులు తమ యొక్క పశువులను కట్టడిలో ఉంచుకోవాలని, రోడ్లపై తిరగడానికి అనుమతించవద్దని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ అన్నారు. పశువులు ప్రధాన రహదారులు, కూడలిలలో సంచరించడం వల్లన ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా వాహనదారులతో పాటు పశువులు ప్రమాదాల బారిన పాడుతున్నాయని కొన్ని సందర్భాల్లో ఆస్తి నష్టం, ప్రాణం నష్టం కూడా జరుగుతుందని ఎస్ఐ వివరించారు.

## పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఖానాపూర్ జూలై 8 (ప్రజా జ్యోతి) : పురుషులతో సమానంగా మహిళలలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం దస్తురాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ...వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే మహిళ శక్తి క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 వందల రూపాయాలకే గ్యాస్ అందిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సకాలంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను బ్యాంకులలో జమా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిట్లో వైద్య సేవలు..

### పట్టణంలో బస్తి దావకానకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ జూలై 8(ప్రజాజ్యోతి) : ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంలో వైద్య సేవలు అందించేందుకు ఖానాపూర్ పట్టణంలోని తిమ్మాపూర్ శివారులో బస్తి దవఖాన కు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ ఉండాలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికని దయానంద్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ కాంగ్రెస్ నాయకులు మధిరే సత్యనారా యణ బాలసంకుల రాజేందర్ ఖానాపూర్ తాసిల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర కుల సంఘ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు సత్యనారాయణ ను సన్మానించిన ఎమ్మెల్యే బోజపటేల్



ఖానాపూర్ జూలై 8 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీకి చెందిన మధుర సత్యనారాయణకు ఇటీవల మహేంద్ర సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడిగా పదవి వరించింది ఈ సందర్భంగా ఖానాపూర్ పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే బొజ్జపటేల్ మదన సత్యనారాయణ శాలువాతో ఘనంగా సత్కరించి మరింత ఉన్న పదవులు పొందాలని ఆకాంక్షించారు అయితే సత్యనారాయణ మహేంద్ర సంఘంలో కార్యకర్త స్థాయి నుంచి రెండుసార్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తదుపరి రెండుసార్లు నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతంగా పనిచేసే కుల సంఘాల అభివృద్ధికి కృషి చేసిన సత్యనారాయణకు ఇటీవల రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడిగా సమచిత స్థానం లభించిందని ఖానాపూర్ మండల వాసులు కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పడాల భూషణ్ అబ్దుల్ మజీద్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులునాయకులు జంగిల్ శంకర్ నయీమ్ ఖాన్లతో పాటు పలువురు పాల్గొన్నారు

## పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలి





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 8, (ప్రజాజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణ మరమ్మత్తుల కోసం అవసరమైన నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలలో వివిధ మరమ్మత్తుల పనుల నిర్వహణ పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో మరుగుదొడ్లు, పైకప్పులు (స్లాబ్), ప్రహరీ గోడలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన మరమ్మత్తులపై స్పష్టమైన అంచనాల నివేదికలను తక్షణం రూపొందించాలని ఆదేశించారు. అత్యవసరంగా అవసరమైన పనులను మంజూరైన నిధులతోనే పూర్తిచేయాలని సూచించారు. ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల కూల్చివేతను దశలవారీగా చేపడుతున్నట్టు తెలిపారు. భవిత కేంద్రాల్లో దివ్యంగా పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణ, అధికారులు ప్రవీణ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఎనిమిది సీసీ కెమెరాలు ఏర్పాటు



ఖానాపూర్ జూలై 8 (ప్రజాజ్యోతి) : ఇటీవల దేవాలయాల్లో తరచూ దొంగతనాలు జరుగుతున్న దృశ్య ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీం చౌరస్తాలో గల విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ నిర్మించిన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరేంద్ర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు కమిటీ తెలిపింది ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాహుల్ గైక్వాడ్ దేవాలయ కమిటీ సభ్యులను అభినందించారు సీసీ కెమెరాల వల్ల నేరాల నిరూపణలతో పాటు నిరత్తుల గుండెల్లో భయబ్రాలను రేకిచ్చే విధంగా ఉంటుందని కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కమిటీ నాయకులు భావనల నాగభూషణం తుమ్మనపల్లి వెంకట్ రమణ జగన్ భీమన్న శ్రీనివాస్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు

## రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

- బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- రోగులకు అందుబాటులో ఉండాలి సమయపాలన పాటించాలి
- అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా





బోథ్, జూలై 8 (ప్రజా జ్యోతి) : బోథ్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ఆసుపత్రి లోని పలు రికార్డులు పరిశీలించి సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్మాణం లో ఉన్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి సదరు గుత్తేదరుతో మాట్లాడి తొందరగా పనులు పూర్తి చేయాలనీ అదేషించారు.అనంతరం ఆసుపత్రి లోని రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్ ను ఆదేశించారు. అనంతరం ల్యాబ్ ను సందర్శించి సీజనల్ వ్యాధులు వర్ష కాలం వస్తాయని ల్యాబ్ సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని, సమయ పాలన పాటించాలని మూడు షిఫ్ట్ లుగా విధులు నిర్వహించాలని సూచించారు. బయోమెట్రిక్ విధానం అమర్చాలామి సూచించారు,అంతే కాకుండా ఇంకా నూతన ల్యాబ్,బ్లడ్ బ్యాంకు సోకార్యం కోసం, ఇతర సౌకర్యాలు కల్పన కోసం7కోట్ల నిధులు కేటాయించామని వాటికి త్వరలోనే టెండర్ లు పిలుస్తామని అన్నారు. ముఖ్యంగా గిరిజనులు ఉండే ప్రాంతం కావున వైద్యులు అప్రమత్తం గా ఉండాలని, వార్డులో బయట సీసీ కెమెరాలు అమర్చాలని స్థానిక ఏస్ఐ కి సూచించారు. ఈ కార్యక్రమం లో బోథ్ మార్కెట్ కమిటీ చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ జూలై 8 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ మండల కేంద్రంలో ఆరోగ్య ఉప కేంద్రం, ఎంపిడిఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులు, మస్కాపూర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు, బాధనకుర్తిలో ఆరోగ్య ఉప కేంద్రం ,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి కార్యక్రమాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని,పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎమ్మార్వో సుజాత ఎంపీడీవో సునీత తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ చైర్మన్ పడగల భూషణ్ వైస్ చైర్మన్ మాజీ ద్ మండల పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ తోట సత్యం జంగిల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 110 ఎకరాల్లో అక్రమంగా కబ్జాలో ఉన్న వాళ్లపై ఎమ్మెల్యే తీసుకోనున్న చర్యలకు జేయసి స్వాగతిస్తున్నాం

ఖానాపూర్ జూలై 8 (ప్రజాజ్యోతి) : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు ఖానాపూర్ లో చేయాలని ఏర్పాటుచేసిన జేఏసీ కమిటీ 110 ఎకరాలు అక్రమంగా పట్టా చేసుకొని కబ్జాలో ఉన్న వారిపై చర్యలు తీసుకుంటామని స్థానిక శాసన సభ్యులు బొజ్జు పటేల్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. సర్వే చేసి కబ్జా దారుల భూమి తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ స్థలంలో ఇంటిగ్రే టెడ్ స్కూల్ నిర్మించాలని జేఏసీ తరపున కోరుతున్నామని అన్నారు ఈ మేరకు స్థానిక తెలంగాణ తల్లి చౌక్లో బహిరంగంగా ప్రకటించారు. జేఏసీ కమిటీ నాలుగు మండలాల విద్యార్థుల భవిష్యత్తు ని దృష్టిలో పెట్టుకొని ఒక మంచి ఉద్దేశంతోనే ఖానాపూర్ పరిసర మండలాల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారనే ఆలోచనతో ఖానాపూర్ లోనే నిర్మించాలని ఏర్పాటయిందన్నారు పార్టీ లకు అతీతంగా సాధన జేఏసీ కమిటీ వేయడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికలలో లాభం చేకూర్చుకోడానికి వేసిన కమిటీ కాదని రాజకీయ లతో సంబంధం లేదని ఎమ్మెల్యే పైజేయసీకి వ్యతిరేకత లేదన్నారు. ఖానాపూర్‌లో స్కూల్ నిర్మించాలని అంటున్నాం తప్ప ఎమ్మెల్యేను ద్వేషించడంతోపాటు తప్పుడు ఆరోపణలు చేయడం లేదన్నారు. సాధన జేఏసీ లో ఉన్న ఏ పార్టీ నాయకులు అయినా ఇతర పెత్తందారీలుగా చాలామణి అవుతున్న వివిధ రంగాలలో ఉన్న ఎవరైనా సరే 110 ఎకరాలలో అక్రమ పట్టా తీసుకున్న వారిని దోషిగా నిలబెట్టి చట్టపరంగా శిక్షించాలని ఇది గొప్ప నిర్ణయంగా భావిస్తామని జేఏసీ స్పష్టం చేసింది. మొదట ఖానాపూర్ కి సాంక్షన్ దాన్ని ఇక్కడ నిర్మించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు సాగి లక్ష్మణ రావు కన్వీనర్ నంది రామయ్య కో - కన్వీనర్ లు ఆకుల శ్రీనివాస్ బిసి రాజన్న కొండాడి గంగరావు ప్రధాన కార్యదర్శి కాశవేణి ప్రణయ్ కుమార్ కోశాధికారి ఎనగందుల నారాయణ ముఖ్య సలహాదారులు అంకం మహేందర్.రాపెల్లి రవీందర్. అబ్దుల్ ఖలీల్. నారాయణ. సందుపట్ల శ్రావణ్. గౌరికర్ రాజు. పుప్పాల ఉపేందర్. ఇర్ఫాన్ దానిష్.ఎడ్ల రాజేశ్వర్. గట్టు రాజేశ్వర్. రాజశేఖర్. అఖిల్. ప్రణీత్ లు పాల్గొన్నారు.

## పూడూర్‌లో విద్యార్థులకు వాటర్ సమస్య

– విద్యార్థులు ఎదుర్కొంటున్న వాటర్ సమస్యను తెలుసుకున్న అంబేద్కర్ సంఘం అధ్యక్షులు





**గద్వాల(ప్రజా జ్యోతి) జులై 08:** జోగులాంబ గద్వాల జిల్లా పూడూర్ గ్రామములో జడ్పీ,హెచ్,ఎస్, హైస్కూల్లో విద్యార్థులు వాటర్ సమస్యతో కొని సంవత్సరాల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా అట్టి విషయాన్ని తెలుసుకున్న పూడూరు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అయ్యన్న వెంటనే తమ అధ్యక్షులతో గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ను సందర్శించి విద్యార్థులకు వాటర్ సమస్య గురించి స్కూల్ ప్రధానోపాధ్యాయుడుతో ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది. అనంతరం గ్రామ సెక్రెటరీ ని కలిసి విద్యార్థులు వాటర్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అట్టి సమస్యను తీర్చాలంటూ సెక్రెటరీ ని అడగడంతో సెక్రెటరీ కూడా అనుకూలంగా స్పందిస్తూ విద్యార్థులకు వాటర్ ప్రాబ్లంను అతి త్వరలోనే వాటర్ సమస్యను తీరుస్తానని.మరియు గ్రామంలో వీధిలైట్లు సమస్య ఉంది అటీ సమస్యను కూడా త్వరలోనే చేస్తానని గ్రామ సెక్రెటరీ తెలపడం జరిగింది.విద్యార్థుల వాటర్ సమస్య కొరకై కృషి చేసినటువంటి వారు పూడూరు గ్రామ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు అయ్యన్న,లైన్మెన్ హుస్సేన్, రైల్వే గార్డు ఆనందరావు,బిసన్న, కుమార్, బిసన్న, వీరందరికీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

## రేషన్ కార్డు ప్రక్రియను గాలికి వదిలేసిన గట్టు ఎమ్మార్వో అధికారులు

– రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు ప్రక్రియను ప్రారంభిస్తే అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 08:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో రేషన్ కార్డు ప్రక్రియను గాలికి వదిలేసిన గట్టు మండల ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డులు నూతన ప్రక్రియను గట్టు మండల ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు విధులపట్ల చాలా నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారు.ఎంతోమంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఎమ్మార్వో ఆఫీస్ కు నెలలు తరబడి తిరుగుతున్న ఒక్క రేషన్ కార్డు పని కావడం లేదు అని గట్టు మండలం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇతర మండలాలలో రేషన్ కార్డులు ప్రక్రియ విజయవంతంగా నడుస్తుంది,గట్టు మండలం ఎమ్మార్వో ఆఫీస్ లోని అధికారులు మాత్రం చాలా నిర్లక్ష్యంగా ఉన్నారు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఒక్క రేషన్ కార్డు ప్రక్రియ కూడా సాఫీగా అవటం లేవు గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డుల ప్రక్రియ మొదలు పెటింది, ఇప్పుడు ఓపెన్ అయింది అని ప్రజలు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారు కానీ, రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్,సినియర్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్లు,ఎమ్మార్వో గాని ఎవ్వరు అధికారులు పట్టించుకుంటలేరని గట్టు మండలం ప్రజలు ఆవేదన తెలిపారు.దీనిపై జిల్లా కలెక్టర్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ గట్టు మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తహసిల్దార్‌కు వినతి



**అడ్డాకుల 8 (ప్రజా జ్యోతి).** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనీ కెవిపిఎస్ నాయకులు మంగళవారం అడ్డాకుల తహసిల్దార్ శేఖర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్డాకుల మండల కేంద్రంలో 46 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా, అందులో దళితులకు కేవలం 4 మాత్రమే వచ్చాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్య రాజు, సిఐటియు నాయకులు కిల్లి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మునగల శెట్టి బాలరాజు, జిల్లా నాయకులు మనోహర్, మండల నాయకులు పాతిరి నాగవర్ధన్, మునగల శ్రీకాంత్, శాఖాపూర్ చెన్నకేశవులు, ఆంజనేయులు, గుడిబండ శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**నర్వ జులై 8 ( ప్రజా జ్యోతి )** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి. 76వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర చెడు గ్రామంలో. వైయస్సార్సీపి నాయకులు కర్ని గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు కర్ని గంగాధర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు నేటికీ 108, ఆరోగ్య శ్రీ పథకం, ఫీజు రీయంబర్స్మెంట్ పేదలకు ఎంతో మేలు చేకూర్చారన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య, మైబు, నాగరాజు రెడ్డి, శ్రీహరి, శ్రీనివాసులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 22న దేవరకద్రలో బోనాల పండగ



**దేవరకద్ర జులై 8 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో ఈనెల 22న బోనాల పండుగ జరుగుతుంది ని ప్రజలు తెలిపారు. మంగళవారం గ్రామంలో జరిగే బోనాల పండుగ పై సమావేశాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో బోనాల పండుగ కార్యక్రమాన్ని జయప్రదం నాయకులు ప్రజలు కోరారు. బోనాల పండుగ కార్యక్రమాన్ని అందరం కలిసి కట్టుగా చదువుకోవాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో లక్ష్మీకాంత్ రెడ్డి బాలస్వామి గోవర్ధన్ రెడ్డి వెంకటేష్ వెంకట్ రాములు బాలు రాజు శీను రాంపండు రాజు శ్రీకాంత్ యాదవ్ రఘు కురుమ శ్రీనివాసులు కురుమన్న చిన్నప్ప బుచ్చన్న వెంకటేష్ వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# 18 మాసాల పాలనలో ఎంతో అభివృద్ధి

- నియోజకవర్గ అభివృద్ధికి వెయ్యి కోట్లు మంజూరు
- దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవండి
- కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి



**అడ్డాకుల, జూలై 8 (ప్రజా జ్యోతి)** 18 మాసాల కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృషితో వెయ్యి కోట్ల రూపాయలతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి అన్నారు. మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం 72 కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్ స్టేషన్ లు, ట్రాన్స్ఫార్మర్ లు, మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించినవేనని గుర్తు చేశారు. అడ్డాకుల మండలానికి ముడా నిధులు 2.50 కోట్లు మంజూరయ్యాయనీ, మీ ప్రభుత్వ హయాంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత150 కోట్లు రూపాయలు నిధులు సర్పంచులకు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. త్వరలోనే రైతులకు 500 రూపాయల బోనస్ ఇవ్వటానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయల ముడా నిధులతో సిసి రోడ్లు వేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని కెసిఆర్ కుటుంబం మొత్తం సోనియా గాంధీ కాళ్ళు మొక్కి తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిని దళితులు చేస్తానన్న సంగతి మర్చిపోయారా.... అని ప్రశ్నించారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు రుణ మాఫీ, రైతు బంధు, ఉచిత కరెంటు, సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు , అలాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ తో తెలంగాణ రాష్ట్ర పరువును భ్రష్టు పట్టించారని విమర్శించారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు.... మీకు దమ్ముంటే జనాలలోకి రండి.....రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో గెలిచి చూపాలని కందూరు నాగిరెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, డిసిసి కార్య దర్శులు గంగుల విజయ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ, నాయకులు మేఘనాథ్, రాములు, కొంరెడ్డి పల్లి ఎంపిటిసి సంతోష, జానంపేట మాజి ఎంపిటిసి, చెన్నమ్మ, సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత ముఖ్యమైనది

– జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల జూలై08(ప్రజా జ్యోతి ప్రతినిధి):** పంచాయతీ కార్యదర్శులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామస్థాయిలో పూర్తిగా అమలు చేసి,ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు,ప్రజా ఫిర్యాదుల విభాగం,సిబ్బంది,పెన్షన్ల మంత్రిత్వశాఖ సహకారంతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ,పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం,గ్రామసభలపై ప్రతీ మండల నుంచి ఇద్దరు చొప్పున పంచాతీయ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత ముఖ్యమైందని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే,కార్యదర్శి ప్రజలతో బలమైన అనుబంధాన్ని నెలకొల్పి,వారి సమస్యలు,అభిప్రాయాలు తెలుసుకుంటూ నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామస్థాయిలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం, ప్రజలకు అందాల్సిన సేవలు, అభివృద్ధి పనులు గ్రామసభల ద్వారానే చర్చించబడాలని,అవి పారదర్శకంగా జరగాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను అర్హుల వరకు చేరేలా చూడాలని సూచించారు.సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి ముఖ్యమైన సాధనం అని పేర్కొన్నారు. ప్రజలెవరికైనా ప్రభుత్వ పనులు, పథకాల వివరాలు తెలుసుకునే హక్కు ఉందని, అందువల్ల పంచాయతీ కార్యదర్శులు తమ వద్ద ఉన్న సమాచారాన్ని పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.మహిళా సంఘాలు,యువజన సంఘాలు, గ్రామ స్థాయిలోని ఇతర సంఘాలతో కలిసి పని చేస్తే అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కార్యదర్శులకు సూచించారు. ఈశిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనిపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో నాగేంద్రం,మాస్టర్ ట్రైనర్ రిటైర్డ్ డీపీవో కృష్ణ, శిక్షణ రీజినల్ మేనేజర్ డా.హన్మంతు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్ఆర్

– ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు
– వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటేనే గుర్తొచ్చేది 108,104 సర్వీసులు: మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 08 (ప్రజా జ్యోతి):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పార్టీలకు అతీతంగా మాట ఇచ్చిన ప్రకారంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రైతాంగానికి సాగుకు నీరు అందించి ఎంతో మేలు చేసిన మహా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి మంత్రి వాకిటి శ్రీహరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదోడికి ఉపయోగపడే పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అందులో భాగంగా ముఖ్యంగా అంబులెన్స్ సేవలు,ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి పేదోడి ముఖాల్లో చిరునవ్వును కలిగించిన మహనీయుడు వైయస్ఆర్ అని ఆయన సేవలను గుర్తు చేశారు. అలాంటి మహా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి ఒక మంత్రిగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ రోజు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి, తెలంగాణ రాష్ట్రం మక్తల్ అసెంబ్లీ 77వ నెంబర్ అసెంబ్లీ కావడం యాదృచ్ఛికంగా ఉందన్నారు. ఇప్పటికి గ్రామ గ్రామాలలోకి వెళితే వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ పేరు మీద ఇచ్చిన ఇల్లే కనబడతాయి అన్నారు. అదేంటో గాని 108 ,104 అంబులెన్స్ సైరా నేను వినబడితే ముందుగా గుర్తుకొచ్చేది మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే ఒక వ్యక్తి కాదు ఒక మాజీ ముఖ్యమంత్రి కాదు రాజశేఖర్ రెడ్డి అంటే బీద బడుగు బలహీన వర్గాలకు శక్తి అని తన పాలనలో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా వైయస్సార్ నిలిచిపోయారని అన్నారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా పాలనను ఆదర్శంగా తీసుకొని నేడు నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల హామీలను నెరవేరుస్తూ ప్రతి పేదోడికి అండగా నిలుస్తున్నారని మంత్రి అన్నారు. అంతేకాకుండా ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకుని తనకు అవకాశం కల్పించిన ఈ రాష్ట్ర రైతులకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో 22వేల కోట్ల రూపాయలని 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుంది అన్నారు. ఏది ఏమైనా ఇప్పటివరకు పేదోడికి అండగా ఉన్న పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీఏ అని అందుకు ఉదాహరణ గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు,అదేవిధంగా ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లే అందుకు ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం




**మల్దకల్ జూలై08(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పై జాం ఫౌండేషన్, ఏక్ స్టెప్ ఫౌండేషన్,ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వల్లా, ప్రజ్వల మొదలగు ఆరు రకాల సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని విద్యార్థులకు డిజిటల్ విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎడ్యుకేట్ గర్ల్స్ కార్యక్రమంలో భాగంగా డ్రాప్ అవుట్ అయిన విద్యార్థిని విద్యార్థులను ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకోటానికి అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని బడిబయట14 సంవత్సరాలు దాటిన విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని అదేవిధంగా ఇంటి దగ్గర వారి చదువుపట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం అందరూ కృషి చేయాలి: ఎమ్మెల్యే




**దేవరకద్ర జులై 8 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్** గ్రామంలో పెండింగ్లో ఉన్న సమస్య పరిష్కారం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన బాధ్యత ఎంత ఉన్నది అని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండల కేంద్రంలో మంగళవారము ఎమ్మెల్యే క్యాంప్ ఆధ్వర్యంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చేసినందుకు చర్యలు తీసుకోని జరుగుతుందని అధికారులు తెలిపారు. పెండింగ్లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే వెంటనే అధికారాలకు ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**డిఆర్ఓ విజయలక్ష్మి**

**రాయపర్తి జులై 8 ప్రజాజ్యోతి :** విద్యార్థులు చదువుతో పాటుగా జీవన నైపుణ్యాలను పెంపొందించుకుని జీవితంలో రాణించాలని వరంగల్ డిఆర్ఓ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం పిఎంఎస్‌హెచ్ఆర్ఐ పథకానికి సంబంధించి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ మరియు స్ఫూర్తి ప్రోగ్రామ్ లో భాగంగా రాయపర్తి లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలను వరంగల్ జిల్ల డిఆర్ఓ .విజయలక్ష్మి సందర్శించారు. విద్యార్థులకి జీవన నైపుణ్యాలు, విలువల గురించి వివరించడం జరిగింది. తర్వాత డిప్యూటీ డిఆర్ డివో.రేణుక దేవి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. సీఎంఓ ఆఫీస్ సీనియర్ జర్నలిస్ట్ బరిగేల శివ మాట్లాడుతూ ఆడ పిల్లలు మన పూర్వీకులలో గొప్ప విజయాలు సాధించిన మహిళలను ఆదర్శంగా తీసుకొని జీవితంలో పైకి ఎదగాలని ఆకాంక్షించారు.అంతే కాకుండ ఈ ప్రోగ్రామ్ నందు అనేక మంది వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని విద్యార్థుల పురోభివృద్ధికి అవసరం అయిన విషయాలను వివరించడం జరిగింది.



ఈ ప్రోగ్రామ్ నందు విద్యార్థులు చేసిన నృత్యం పలువురిని ఆకట్టుకుంది.ఈ ప్రోగ్రామ్ నందు సుజన్ తేజ, ఏఎంఓ. వరంగల్, శ్రీనివాస్ ఎంఈఓ రాయపర్తి, సత్యనారాయణ, మేనేజర్, రాయపర్తి డా.జునైద్, మెడికల్ ఆఫీసర్, రాయపర్తి. నాగేశ్వర్, టాస్క్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ 76వ జయంతి వేడుకలు

- వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**రాయపర్తి జూలై 8 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజక వర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళ వారం ఘనంగా మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలనూ నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోజలయజ్ఞ ప్రదాత,మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డివ జయంతి సందర్భంగా మహనీయునీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈధులకంటి రవీందర్ రెడ్డి. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహానేతకు ఘన నివాళులర్పించి,ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసి సంక్షేమ పాలనతో ప్రజల మనసును గెలుచుకున్న నేత మహనీయుడు డాక్టర్ వైయస్సార్ అని అన్నారు, పేద ప్రజల కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఎన్నటికీ



మర్చిపోమని, ప్రజా సంక్షేమం, విద్య వైద్యం, మరియు వైయస్సార్ ఆశలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మహమూద్, బొమ్మర కళ్యాణ్ గౌడ్, యాకూబ్, రఫీ, సుదర్శన్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, కృష్ణమాచారి, వివిధ గ్రామాల కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి జులై 8 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలోనిరుపేద కుటుంబలకు చెందిన గిద్దె రాజు, సిరిమల్లె సోమయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా మంగళవారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటాలకు నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి. మరియు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ



ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, నాగపూరి సోమయ్య ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు పెద్దగోళ్ళ రాజ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, కుంట రాంబాబు, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, గారే నరేష్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్, తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పసునూరి యకూబ్ రెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు తాళ్లపెల్లి మల్లేష్, నాకిర్త అశోక్, చెడుపాక చిన్న వీరయ్య, అంజయ్య, ప్రభాకర్, రవి, కుక్కల మహేందర్, యాకయ్య, చిలుముల యాకస్వామి, ప్రసాద్, గారే ప్రశాంత్, పవన్, కుక్కల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

- సైనికుల్ల పనిచేసి విజయకేతనం ఎగరవేయాలి
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహ నాయక్



**రాయపర్తి, జులై 8 ప్రజాజ్యోతి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైని కుల్ల పనిచేసే బి ఆర్ ఎస్ పార్టీ విజయ దుందుబి మోగించాలి అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మూణావత్ నరసింహ నాయక్ అన్నారు మంగళవారం మండలంలోని మొరిపిరాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగారాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్ తాజా మాజీ సర్పంచ్ అనిరెడ్డి యకూబ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చినరాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల



పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ సీనియర్ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, నాగపూరి సోమయ్య గ్రామ పార్టీ ఇంచార్జి వేముల రమేష్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, పెద్దగోని జీవన్, దోమల నవీన్ స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు ఏనుగు కుమార్, సోమిరెడ్డి, బొమ్మెరబోయిన మహేష్, బిర్రు మంజుల, కైతోజు సోమయ్య, బావుసింగ్, సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

- వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**సంగెం, జులై 8 (ప్రజాజ్యోతి) :** ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి వాగ్దానం చేసి అమలు చేసిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మంగళవారం రోజున మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజశేఖర్ రెడ్డి చేసిన ప్రజల సంక్షేమ పథకాలు 108 రాజీవ్ ఆరోగ్యశ్రీ రైతు రుణమాఫీ రాజీవ యువశక్తి రాజీవ్ యువ కిరణాలు ఫీజు రియంబర్స్మెంట్ ఇందిరమ్మ ఇండ్లు ఎన్నో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగినదని అన్నారు.ఇదే ప్రజా పాలన కాంగ్రెస్ పాలన అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఆగపాటి రాజు,మాజీ సర్పంచులు కందగట్ల నరహరి,ఇండ్ల రవికుమార్,జగన్నాథ చారి,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి యాకుబ్ పాష,బీసీ సెల్ అధ్యక్షులు గోపతి రవి,కుంటపల్లి గ్రామ అధ్యక్షులు పెంతల ప్రతాపరెడ్డి,సంగెం గ్రామ మాజీ యూత్ గుండేటి రాజేష్,ఆగపాటి రామకృష్ణ,మండల సీనియర్ నాయకులు పులి సాంబయ్య,నల్లతీగల రవి,అనిరుద్,నమిండ్ల ఏలియా,చెలకలపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు

# రేపు దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెని జయప్రదం చేయండి

- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**మరిపెడ, జూలై 08 (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మిక శ్రామికులకు కర్షక వర్గానికి రైతాంగానికి సంబంధించిన చట్టాలను ఏకపక్షంగా నాలుగు లేబర్ కోడులను రద్దు చేయడం జరిగింది.అదేవిధంగా కార్మిక శ్రామికులకు సంబంధించిన 56 చట్టాలలో సమూల మార్పులను తీసుకురావడం జరిగింది.దీనివల్ల కార్మికుల యొక్క భవిష్యత్తును దెబ్బతీయడానికి బిజెపి ప్రభుత్వం కూడుకొని కార్పోరేట్ విధానాన్ని ప్రోత్సహిస్తుంది దీనిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా రేపు జరిగేటువంటి దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెనుమరిపెడ మండలంలో జయప్రదం చేయాలని ఏఐటిసి అధ్యక్షుడు ఎల్లుట్ల నారాయణ, పి.వెంకన్న వీరేందర్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్,పట్టణ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావి పూడికతీతలో అపశృతి

**హసన్ పర్తి, జులై 08 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మూల భూపాల్ కు చెందిన వ్యవసాయ బావిలో క్రేన్ సహాయంతో పూడిక తీసే పనిలో భాగంగా క్రేన్ సహాయంతో కూలీలు బావిలోకి దిగుతుండగా ఒక్కసారిగా క్రేన్అదుపు తప్పి అమాంతం బావి లో పడిపోయింది. అందులో ఉన్నటువంటి కూలీలు బనగాని రమేష్,బుర్ర సుధాకర్ లకు తీవ్ర గాయాలు కాగా సమాచారం అందుకున్న హసన్ పర్తి 108 అంబులెన్సు సిబ్బంది పైలట్ నాగరాజు, మెడికల్ టెక్నీషియన్ నరేష్ లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స చేస్తూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించడం జరిగింది.





## రజనీకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**హసన్ పర్తి, జులై-08(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశాల మేరకు, హసన్ పర్తి మండల అధ్యక్షుడు డా" బండి రజినికుమార్ అధ్యక్షతన హసన్ పర్తి మండలంలోని కొత్తపెల్లి, మల్లారెడ్డిపల్లి, అర్వపెల్లి గ్రామల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, పార్టీకి విధేయుడిగా ఉండి పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను ఎంపీటీసీలుగా, సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జిలు ఎల్లవుల కుమార్ యాదవ్, కందుకూరి చంద్రమోహన్, విక్టరీ బాబు, చింతల లక్ష్మణ్ యాదవ్, జట్టి రాజేందర్, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, ఎంపిటిసి పరిధిలోని కొత్తపెల్లి గ్రామ అధ్యక్షుడు దండ్రి సాంబయ్య, మల్లారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు అల్లా పరమేశ్, అర్వపెల్లి గ్రామ అధ్యక్షుడు బైరగొని రామకృష్ణ, ముఖ్య నాయకులు కేతపాక చిన్ని, చింతనూరి కిషన్,భరత్, గుండా శ్రీధర్, భాస్కర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**శాయంపేట జులై 8 ప్రజాజ్యోతి :** వైఎస్ఆర్ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో వైఎస్ఆర్ అభిమాని మారపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో రైతు రుణమాఫీ, ఉచిత విద్య, పెన్షన్లు, ఆరోగ్య శ్రీ పథకం, పావలా వడ్డీ రుణాలు ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లె అర్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైయస్సార్

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట జులై 8 ప్రజాజ్యోతి :** దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు నిరుపేదల ప్రజలలోకి చొచ్చుకెళ్లే పథకాలు కాంగ్రెస్ హయాంలో వైయస్సార్ ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి చారిత్రాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్ ది అని అన్నారు . ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిందం రవి, మారపెల్లి రవీందర్, మారపెల్లి రాజు, లడే రాజ్ కుమార్, మసికే కుమార్, మారపెల్లి రాజేందర్, మాడిశెట్టి చిరంజీవి, మామిడి సుదర్శన్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ ఎంప్లాయి కుటుంబానికి తోటి ఎంప్లాయిస్ ఆర్థిక సహాయం

**దామెర జూలై 8 ప్రజాజ్యోతి :** మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన గోవిందు జైపాల్ సీడ్ ఎంప్లాయ్ గా ఉద్యోగం చేసి కుటుంబాన్ని పోషించుకునేవాడు, కొద్దిరోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న తోటి సీడ్స్ ఎంప్లాయిస్ అసోసియే షన్ మరియు డిస్ట్రిబ్యూటర్స్ కలిసి అదే గ్రామంలో 55 వేల రూపాయల విలువగల 25 గజాల ఖాళీ ఇట్టి స్థలం కొని వారి కుటుంబ సభ్యులకు ఇంటి స్థలం పత్రాలను ఆర్థిక సహాయంగా అందజేశారు. మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచే విధంగా తోటి ఎంప్లాయిస్ ముందుకు వచ్చిన సహ ఉద్యోగులకు, డిస్ట్రిబ్యూటర్స్‌కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



## మృతుడి కుటుంబానికి పిఏసియస్ చైర్మన్ పరామర్శ



**శాయంపేట జులై 8 ప్రజాజ్యోతి :** మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీనియర్ క్లర్కుగా పనిచేస్తున్న బోమ్మకంటి నాగారాజు అనారోగ్యంతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న శాయంపేట మండల పిఏసియస్ చైర్మన్ కుసుమ శరత్ బాబు మరియు వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి,మృతుడి స్వగ్రామమైన గట్లాకానిపర్తి గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. వారికుటుంబ సభ్యులకు దహన సంస్కారాలకు సంఘం నుండి 15000 ఆర్థిక సహాయ అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యలమంచి జైపాల్ రెడ్డి, గుర్రం అశోక్, బగ్గీ రమేష్, చాడ మహేందర్ రెడ్డి, మంద మల్లయ్య, డైనంపల్లి వసంత మరియు కార్యాలయ సిబ్బంది పెరుగు శంకర్, నాగెల్లి లింగ మూర్తి, పోషాలు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులకు ఒక్కరోజు శిక్షణ



**ఎల్కతుర్తి జులై 8 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రములో రైతువేది కలో భూత్ లెవెల్ అధికారులకు స్థానిక తహసీల్దార్ జగత్ సింగ్ ఆధ్వర్యములో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారన్నారు వేలెరు భీమదేవరపల్లి ఎల్కతుర్తిలోని భూత్ లెవెల్ అధికారులకు ఉదయం 10.00 గం. నుండి సాయంత్రం 5.00 గం వరకు నిర్వహించడం జరిగిందనీ ఎన్నికల యంత్రాంగం సామర్థ్యాన్ని పెంపొందించడం, సేవలను అందించడం పై పలు అంశాలను చర్చించాలని భారత ఎన్నికల కమిషన్ తెలిపిందని అన్నారు వారిని ఉందేశించి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండలానికి చెందిన 43 మంది బిఎల్ఓలు వేలేర్ మండలానికి చెందిన 5 మంది బిఎల్ఓలకు ప్రాథమిక శిక్షణను అందించారు.బి ఎల్ ఓ లు ఓటర్ల జాబితాను సమీకరించి క్షేత్ర సందర్శనకు ఏర్పాటుచేయడం నిర్వహించడం ఓటర్ల సమాచారాన్ని బిఎల్ఓ ల బాధ్యత అని, చనిపోయిన, బదిలీ చేయబడిన లేదా నకిలీ ఓటర్లను గుర్తించడం సరిదిద్దడం ఉపయోగించడం గురించి ఈ శిక్షణా కార్యక్రమంలో బి ఎల్ ఓ లకు ఒక్క రోజు శిక్షణా ఏర్పాటు చేశామని వారన్నారు.ఈ కార్యక్రమములో తహసీల్దార్ జగత్ సింగ్ ఆర్ ఐ లు సదానంద%ళి%, నెహ్రూ,సూపర్ వైసర్ బొంకూరి రవీందర్,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు వైఎస్ఆర్

- నాలుగు తరాలు గుర్తుండి పోయే నాయకుడు వైఎస్
- సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం వైఎస్ఆర్
- మాజీ సర్పంచ్ ఎర్నేని ఆధ్వర్యం ఘనంగా వైఎస్ ఆర్ జయంతి

కోదాడ టౌన్, జూలై 8( ప్రజా జ్యోతి): నాలుగు తరాలు గుర్తుండి పోయే నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. మంగళ వారం మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణం లోని వైఎస్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు రెండు రూపాయల కు కిలో బియ్యం,108, ఆరోగ్య శ్రీ,ఫీజ్ రీ అంబరెస్ మెంట్, వృద్ధాప్య, వితంతు వికలాంగుల పింఛన్ లు, ఉచిత విద్యుత్ అమలు చేసి ప్రజల గుండె ల్లో సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం గా నిలిచారని వైఎస్ సేవలను స్మరించారు. ప్రపంచం ఉన్నంత కాలం వైఎస్ పేరు శాశ్వతంగా ఉంటుందన్నారు. రైతుల పక్ష పాతి గా నిలిచి వ్యవసాయం పండుగ లా మార్చిన రైతు బంధవుడన్నారు. వైఎస్ ఆశయాలను సాధించాలని పిలుపు నిచ్చారు. ఈక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, చామర్తి బ్రహ్మం నెమ్మది ప్రకాష్, దేవ మణి మైలారి శెట్టి భాస్కర్,గంధం పాండు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగే.. దొంగా దొంగా అన్నట్టుగా ఉంది మల్లయ్య యాదవ్ తీరు

కోదాడ టౌన్, జులై 8 (ప్రజా జ్యోతి ): ప్రజలు నిన్ను 58వేల ఓట్లకు పైగా తేడాతో ఓడించినా సిగ్గు రాక మచ్చలేని ఉత్తమ్ పద్మావతి దంపతులపై విమర్శలు చేస్తున్నావ్, నువ్ నీ నాయకులు గంజాయి అక్రమ రవాణా చేసారని ఇసుక దందా బియ్యం దందా మట్టిదందా చేశావనే రాజకియంగా ప్రజలు నిన్ను బొందపెడితే



దొంగే దొంగా దొంగా అన్నట్టుగా కొత్త రాగం ఎత్తుకున్నావ్ , నువ్ నీ సహచరురాలు చేసిన మట్టిదందా వల్ల పట్టణంలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడిన సంగతి ఎవరూ మర్చిపోలేదు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ఎకరానికి ఇంత ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి నువ్ వసూళ్లు చేసిన మామూళ్ల సంగతి ప్రజలు మర్చిపోయారనుకుంటే అది నీ భ్రమే అవుతుంది, 30 సంవత్సరాల రాజకీయంలో అవినీతి మరక లేకుండా రెండు నియోజకవర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఉత్తమ్ పద్మావతి దంపతులపై నిందరోపణలు చేస్తే ప్రజలెవ్వరు నమ్మడానికి సిద్ధంగా లేరన్న విషయం గుర్తుంచుకుంటే మంచిది మల్లయ్య గారు, రాజకీయంగా సమాధి అయినా నిన్ను బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పదవి నుండి పీకేస్తారని సంకేతం రావడంతో నీ పదవిని కాపాడుకోవడానికి నీచపు ఆరోపణలు మొదలుపెట్టావ్ ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలోనే 1990 కోట్లకు పైగా నిధులు తెచ్చి శరవేగంగా కోదాడ నియోజకవర్గాన్ని అబవృద్ధి చేస్తుంటే ఓర్వలేని నువ్వు కళ్లులేని కబోదిలాగ మాట్లాడుతున్నావ్ నువ్ అబద్దాలను ఎంత అరచి గీ పెట్టినా నీకు రాజకీయ భవిషత్తు లేదు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

అనంతగిరి, జులై 8(ప్రజా జ్యోతి): అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో మంగళవారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సంధర్భంగా దివంగత రాజశేఖర్



రెడ్డి విగ్రహానికి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వాయిలసింగవరం గ్రామ మాజీ సర్పంచ్ మరియు మాజీ పిఎసిఎస్ చైర్మన్ అయిన వెంపటి వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం 108 అత్యవసర వాహన సేవ 104 ఆరోగ్య సేవలు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు వితంతు వృద్ధాప్య వికలాంగుల పెన్షన్లు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచింది అని ఆయన కొనియాడారు దివంగత రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు నడవాలని సూచించారు. ఇట్టికార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గద్దె రామారావు, నాయకులు కొల్లు సుబ్బారావు,మేళ్ళచెర్వు చిన బిక్షం,వీరబోయిన సైదులు, బుర్రా నాగమల్లేశ్వరరావు, పిఎసిఎస్ డైరెక్టర్ వీరబోయిన వెంకటేశ్వర్లు,నాగయ్య, నందిగామ సుబ్బారావు, బుర్రా వెంకట నారాయణ, దేవులపల్లి శ్రీను,మల్లెబోయిన సైదులు,వీరబోయిన పుల్లయ్య, శీలం పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# కోదాడ నియోజకవర్గాన్ని బ్రష్టు పట్టించిన మల్లయ్య యాదవ్

- మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- మల్లయ్య ఇకనైనా పిచ్చి మాటలు మానుకో
- గంజాయి అమ్మిన వాళ్లని వెంట పెట్టుకుని తిరిగింది నువ్వు కదా
- ఎన్నికల్లో పోటీ చేస్తే లక్ష ఓట్లతో ఈసారి ప్రజలను నిన్ను ఓడిస్తారు
- 30 వేల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు నువ్వు వద్దని కాంగ్రెస్ పార్టీలో చేరారు
- గత ప్రభుత్వంలో మట్టితోలెందుకు ఎంపీపీ ఎమ్మెల్యేకు డబ్బులు ఇచ్చాం మట్టి కాంట్రాక్టర్లు

కోదాడ టౌన్, జులై 8 (ప్రజా జ్యోతి ): బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా త్వరలోనే మల్లయ్య యాదవ్



ను పీకేస్తారన్న ఆలోచనతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పట్ల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేవలం సానుభూతితో 600 ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి గత ఎన్నికల్లో ప్రజలు 60 వేల ఓట్లతో ఓడించిన ఇంకా సిగ్గు రాలేదని తమ నాయకుల పట్ల అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని ఇకనైనా పిచ్చి మాటలు మానుకోవాలన్నారు. నీ హయాంలో పట్టణంలో ఇల్లు నిర్మించేందుకు ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునని మట్టి, ఇసుక, గంజాయి మాఫియా వాళ్లతో చేతులు కలిపి కోదాడ నియోజకవర్గాన్ని బ్రష్టు పట్టించింది నిజం కాదా అన్నారు. నిన్ను వద్దనుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 30 వేల మంది తమ కాంగ్రెస్ పార్టీలో చేరారని ఈసారి కనుక నువ్వు ఎన్నికల్లో పోటీ చేస్తే లక్ష ఓట్లతో ఓడిపోవడం ఖాయమన్నారు. మట్టి కాంట్రాక్టర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తాము పూర్తిగా విసిగిపోయామని మా వద్ద ఎంపీపీ, ఎమ్మెల్యే డబ్బులు వసూలు చేసి కూడా మట్టి తోలకాలు తోలనివ్వలేదని ప్రస్తుత ప్రభుత్వంలో ఎవ్వరికి కూడా ఎక్కడ ఒక్క రూపాయి ఇవ్వకుండా ప్రజలకు తక్కువ ధరకే మట్టిని అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తావరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, శ్రీనివాసరెడ్డి, పాలూరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ, సుశీల రాజు, కట్టేబోయిన శ్రీను, డేగ శ్రీధర్,రజనీకాంత్, బాగ్దాద్, ధావల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

నడిగూడెంలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

నడిగూడెం, జులై 8, ప్రజా జ్యోతి: ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత వ్యక్తి ఎప్పటికీ మరువని మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మండల సమన్వయ కమిటీ సభ్యులు దున్న శ్రీనివాస్,నడిగూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ అన్నారు.
మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మహానేత డాక్టర్ వైయస్సార్ 76వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ,పేదలు,చిన్నపిల్లలు ఆరోగ్యంకై రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన మహానేతగా ప్రజల హృదయాల్లో ఎప్పటికి నిలిచిపోతారని



అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, సమన్వయ కమిటీ సభ్యులు వేపూరి సుధీర్, వేణుగోపాలపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల సోమయ్య, నడిగూడెం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లపు గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు శ్రీనివాస్, దున్నా లింగయ్య, కాసాని శివ కృష్ణ, నాగారపు రాము, శ్రీరాముల శ్రీనివాస్,గంటేపంగు విజయ్, హైమద్, మాతంగి మాధవరావు,డాక్టర్ గుజ్జా వీరస్వామి,దేవరంగుల నాగభూషణం,బుచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు

సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

తుంగతుర్తి, జులై 8(ప్రజా జ్యోతి): తిరుమలగిరి పట్టణంలో జూలై 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా ఎస్పి నరసింహా తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని, డబుల్ బారికేడ్లు నిర్మించాలని తెలిపారు. విఐపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు.
హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్లు వెడల్పుగా చేయాలని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో రానున్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి, చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు లోపలకు, బయటకు వెళ్ళేల తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పిలకు ప్రోటోకాల్, సభవేదిక వద్ద ఆర్డీఓ ఇంచార్జిలను నియమించాలని విధులు కేటాయించామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బారికెట్స్ ఆర్ అండ్ బి అధికారులు పకడ్బందీగా వేయాలన్నారు. ప్రజల కోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఒక



అధికారిని ఇంచార్జి గా ఉంచాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు. అధికారులు ఐడి కార్డులు తహసిల్దార్ చూడాలన్నారు. . సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, ఆర్డీఓ వేణుమాధవ్, డీ ఎఫ్ ఓ సతీష్ కుమార్, డిఆర్డీఓ వివి అప్పారావు, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ చంద్రశేఖర్, డిపిఓ యాదగిరి, డీఎండబ్ల్యూఓ జగధీష్ రెడ్డి, డిటిడిఓ శంకర్, ఫైర్ ఆఫీసర్ క్రిష్ణా రేడ్డి,, తహసీల్దార్ హరిప్రాసాద్, మున్సిపల్ కమిషనర్ మున్వర్, అధికారులు, పోలిసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఉండాలి

నడిగూడెం, జులై 8, ప్రజా జ్యోతి: విద్యార్థి దశ నుండే ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ఉండాలని తహసీల్దార్ వి. సరిత తెలిపారు. మంగళవారం వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ విద్యార్థులు తమ




కుటుంబ సభ్యులకు తెలియ చేయాల్సిన భాద్యత ఉందన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో భూసారం తగ్గుతుందన్నారు. దీంతో భవిష్యత్ లో పంటల సాగుకు భూములు అనుకూలంగా ఉండవన్నారు. కాబట్టి ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. వ్యవసాయ భూమి లేని పేదలు తమ ఇంటి ఆవరణలో కూరగాయలు సాగు చేయాలన్నారు. నేల సారం పెరగాలంటే మనకు అందుబాటులో ఉండే సహజ వనరులను ఉపయోగించుకోవాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమన్నారు. అనంతరం గ్రామంలో పలు వీదుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులను కోరుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి ఉపేందర్రావు, ప్రధానోపాధ్యాయురాలు గుత్తా కరుణ, దున్న రాజు, రైతులు పందిరి వెంకటరెడ్డి, బీరవల్లి సీతారామ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి

## జనహృదయనేత వైయస్ ఆర్ వైయస్సార్ చిరస్మరణీయుడు

కోదాడ టౌన్,జులై 8( ప్రజా జ్యోతి ): జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ






చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం వైయస్సార్ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్నఆయన విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, శ్రీధర్,గంధం యాదగిరి, కట్టే బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, కుడుముల లక్ష్మీనారాయణ, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, డేగ శ్రీధర్, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, ఖాజా గౌడ్, సైదిబాబు, ఖలీల్, మునీర్, నాగేందర్ రెడ్డి, దావల్,ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి లలో మెనూ పక్కాగా అమలు చేయాలి

## – తహసీల్దార్ బి. జవహర్ లాల్

దామరచర్ల, జులై 08,(ప్రజాజ్యోతి): విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం ప్రకటించిన మెనూ విధిగా అమలు పరచాలని తాహా సిల్దార్ బానోతు జవహర్ లాల్ పేర్కొన్నారు.



మంగళవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు తయారు చేయబడిన ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించబడేపాఠశాలలో రోజువారిగా ప్రకటించబడిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. నోటీస్ బోర్డుపై ప్రతిరోజు మెనూ రాయాల న్నారు. స్టోర్ రూమ్ లో ఆహార పదార్థాలు తీసుకునే సందర్భంలో విద్యార్థినిల భాగస్వామ్యం ఉండాలని తెలిపారు. పాఠశాల పరిసరాలు మూత్రశాలలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవా లని బాలికలు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన చేయటం ద్వారా కఠిన మైన అంశాలు కూడా సులభంగా విద్యార్థినిలకు అర్థమవుతాయన్నారు. ఉపాధ్యాయులు బోధన అభ్యసన ప్రక్రియలలో విరివిగా డిజిటల్ తరగతులను వినియోగించుకోవాలని కోరారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, ప్రత్యేక అధికారిణి కవిత తదితరులు ఉన్నారు.

## బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావుకు శుభాకాంక్షలు తెలిపిన బాన్సువాడ బిజెపి నాయకులు



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 08.** మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నూతనగా ఎన్నికైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ని బాన్సువాడ బిజెపి నాయకులు మర్యాదపదకంగా కలిసి హర్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ చిదుర సాయిలు బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి అందే చిరంజీవి. ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ ప్రసాద్ సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ గురుజ శివ శంకర్ బిజెపి నాయకులు పాశం భాస్కర్ రెడ్డి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సతీ సమేతంగా నల్ల పోచమ్మకు తన స్వగ్రామంలో బోనం సమర్పించిన పోచారం దంపతులు







**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 08.** బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం గ్రామంలో ఆషాఢ మాసం బోనాల పండుగలో సతీసమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి పుష్ప, సోదరుడు పోచారం శంభు రెడ్డి ప్రేమల బోనాల పండుగ ఉత్సవాలలో బాన్సువాడ మండల నాయకులు, పోచారం గ్రామస్థులు పాల్గొన్నారు.

## బడా భీమ్ గల్ వీడీసి అధ్యక్షుడిగా బద్రి

ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నిక







**భీమ్ గల్ జూలై 8 ప్రజాజ్యోతి** భీమ్ గల్ మండలం బడా భీమ్ గల్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా మోర్తాడ్ లింబాద్రి (లయన్స్ బద్రి) మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వెన్ను ప్రకాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బద్రి మాట్లాడుతూ తనను ఐదవ సారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ రుణపడి ఉంటానని అధ్యక్షుడిగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి గ్రామ అభివృద్ధికి పాటుపడుతాన న్నారు. ఈ కార్యాలయంలో సభ్యులు కిషన్, సాయిబాబా, రాజ్ కుమార్, సునీల్ అశోక్, గణేష్, వేణు, అనిల్, కిరణ్, మురళి, హనుమా%శీ%డ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి దూరం.. ప్రజలకు భారం

- జన వాసాలకు సుదూరంగా భీమ్ గల్ తహసీల్ కార్యాలయం
- ప్రాథమిక సౌకర్యాలు లేక ఇబ్బందులు
- కార్యాలయాన్ని మార్చాలంటున్న మండల ప్రజలు









**భీమ్ గల్ జూలై 8 ప్రజాజ్యోతి** ప్రతీరోజు వందలాది మంది సందర్శించే భీమ్ గల్ తహసీల్దార్ కార్యాలయం మౌలిక సదుపాయాలు లేక పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంది. పట్టణం నడిబొడ్డున ఉన్న పాత తహసీల్దార్ భవనాన్ని గత ప్రభుత్వ హయంలో మార్కెట్ యార్డ్ పేరట కూల్చివేశారు. ఇట్టి తహసీల్దార్ కార్యాలయాన్ని ఊరి చివరన కప్పల వాగు ప్రక్కన గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహ భవనానికి తరలించారు. భీమ్ గల్ బస్టాండ్ కు సుమారు మూడు కిలోమీటర్ల లోపు సుదూరంగా ఉన్న ఈ కార్యాలయానికి రవాణా సౌకర్యం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆటోల్లో వెళ్ళాలంటే ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి. ఒకవేళ అటు వైపు వెళ్ళే ఎలాంటి వాహనం పైన వెళ్ళిన రామాలయం వద్దనే రోడ్డు పై దింపేస్తారు. ఇక అక్కడినుండి కాలి నడకన రానుపోను దాదాపు కిలోమీటర్ పైన నడవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. నిత్యం వందలాది మంది రైతులు, విద్యార్థులు, వికలాంగులు, ఇతరులు, సందర్శించే ఈ తహసీల్దార్ కార్యాలయాన్నీ అటు అధికారులు ఇటు పాలకులు పూర్తిగా నిర్లక్ష్యంగా వదిలేశారు. తహసీల్దార్ కార్యాలయానికి సరిపోయేంత విశాలమైన భవనం లేకపోవడం, నిత్యం తమ అవసరాల నిమిత్తం వందలాది మంది సందర్శించే ఈ కార్యాలయంలో కనీసం కూర్చోడానికి కూడా స్థలం లేక ఆరు బయట చెట్లకింద సేద తీర్చుకుంటున్నారు.. వర్షాకాలం కావడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు వర్షం పడితే తడవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. శిథిలావస్థలో ఉన్న ఈ భవనంలో గదుల లోపల అడుగుభాగం కుంగిపోయి మరమ్మత్తులకు నోచుకోక అందులోంచి పాములు, తేళ్ళు ఇతర విష కీటకాలు బయటకు రావడం తో ఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉ ద్యోగులు సైతం విధులు నిర్వహించడానికి కూడా జంకుతున్నారు. ఇక్కడికి పనుల నిమిత్తం వచ్చినవారు పనులు ఆలస్యమైతే కొనడానికి నీరు, తేనీరు, కూడా అందుబాటులో లేకపోవడం గమనర్హం. ఈ కార్యాలయంలో ప్రజలకు కలిగే అసౌకర్యాలను పరిగణనలోకి తీసుకొని పై. అధికారులు, పాలకులు, చొరవ తీసుకొని పట్టణం లోని అన్ని సౌకర్యాలు గల భవనం లోకి తహసీల్ కార్యాలయాన్ని మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**- ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చూడాలి.**
**- భీమ్ గల్ సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు**
**- నీలంరవి**

భీమ్ గల్ తహసీల్దార్ కార్యాయానికి రావడానికి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మండలం లో బ్రతుకు తెరువుకోసం గల్ఫ్ బాట పట్టినవారి కుటుంబాలే ఎక్కువ ఉన్నాయి. దీంతో తమ వాళ్ళు గల్ఫ్ లో ఉండడం తో రెవెన్యూ అవసరాల కోసం మహిళలే ఎక్కువ వస్తారు. వీరికి కార్యాలయానికి రావడానికి రవాణా సౌకర్యాలు లేక, తంటాలు పడుతున్నారు. విద్యార్థులు, వృద్ధులు, కూడా, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పై సర్వసమాజ్ కమిటీ తరుపున అన్ని సౌకర్యాలుగల భవనంలోకి ప్రజలకు అందుబాటులో తహసిల్దార్ కార్యాలయాన్ని మార్చాలని అధికారులకు విన్నపించుకుంటాం.

## మండల సమైక్య ప్రత్యేక సమావేశం

ఏపీఎం గంగాధర్!





**బీర్కూర్ జులై 08 ప్రజా జ్యోతి** మహిళా శక్తి సంబరాల లో భాగంగా మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశం లో గ్రామం లో కొత్త సంఘాలు ఏర్పాటు, వికలాంగుల సంఘాలు, 60 సంవత్సరాల పై బడిన వారికీ పెద్దల సంఘాలు ఏర్పాటు ప్రభుత్వం మహిళలకు ఆదాయభివృద్ధి కొరకు చిన్న చిన్న వ్యాపారం కొరకు బ్యాంకు రుణాలు, స్త్రీ నిది ఋణం మరియు ప్రమాద బీమా, లోన్ బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు, వనమహోత్సవం లో ఇంటి దగ్గర మొక్కలు నాటడం, మార్కెటింగ్, కార్యక్రమం, విద్యార్థులకు యూనిఫామ్ కుట్టడం, 2025-2026 కార్యాచరణ 100% రికవరీ, రుణాలు అందించాలని చేయడం జరిగింది, ఈ సమావేశంలో అధ్యక్షురాలు సుభద్ర, ఎంపీడీఓ , డీపీఎం సాయిలు, ఏపీఎం, ఏ పి ఓ జీపీ సెక్రటరీ, సి సి ఎస్, వి ఓ ఏ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

### అయ్యప్ప నిత్యాన్నదాన ట్రస్ట్‌కు

## మాజీ ఎంపీ ఐదు లక్షల విరాళం





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జులై 08.** బాన్సువాడ అయ్యప్ప ఆలయ శ్రీ అయ్యప్ప నిత్య అన్నదాన ట్రస్టుకు జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ట్రస్ట్ కు 5 లక్షల రూపాయల విరాళం ఇచ్చారు. అట్టి రూపాయల ను అయ్యప్ప నిత్యానంద ట్రస్టు ఖాతాలో వేయడం జరిగింది చెప్పిన వెంటనే ఖాతాలో వేయడం నిజంగా అభినందనీయం వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్ప ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అయ్యప్పస్వామి ఆలయ గురుస్వాములు ఆశీర్వదించారు.

### ఇందిరమ్మ ఇండ్లను

## పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి





**బీర్కూర్ జూలై 08 (ప్రజాజ్యోతి)** గ్రామ పంచాయతీ చించోలీ గ్రామములో సబ్ కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొని వారికీ కట్టుకొలని తెలిపారు. పనులు జరిగే కొద్దీ బిల్లును మీ అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మహబూబ్, పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారికి ఘన సన్మానం



**బోధన్ జూలై 08. (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అభివృద్ధి ప్రత్యేక అధికారిగా టి.రవి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు, పీఆర్టీయు నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివలింగ్ గాలప్ప, ఎంపీఈఓ మన్‌మోహన్ శాస్త్రి, పీఆర్టీయు రెంజల్ మండల అధ్యక్షుడు తాళ్ళ సోమలింగం గౌడ్, పీఆర్టీయు ఎడపల్లి మండల అధ్యక్షుడు చెల్లడి సాయిరెడ్డి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పర్మిషన్స్ లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాల..!

- కోర్టు నుంచి ఆర్డర్స్ వచ్చాయి అంటున్నా యాజమాన్యం.!
- నాలుగు వారాలు ఆగండి అంటూ మౌనం వహిస్తున్న డిఇఓ
- గందర గోళంలో విద్యార్థులు, తల్లితండ్రులు
- స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుతున్న విద్యార్థి సంఘాలు టిఎన్ఎస్, పిడిఎస్‌యు (ఎస్), టిఎస్‌పి





**బాన్సువాడ ఆర్ సి జూలై 08 ప్రజా జ్యోతి** విద్యాశాఖ నుండిఎలాంటి అనుమతులు పొందకుండా బాన్సువాడలో శ్రీ చైతన్య టెక్నో పాఠశాల నడిపిస్తున్నడంతో మంగళవారం విద్యార్థి సంఘాలు శ్రీ చైతన్య యాజమాన్యం కోర్టు నుండి డీఈఓకు ఆదేసాలు వచ్చాయని తెలిపారు నాలుగు వారాలు ఏదైనా ఒక నిర్ణయం తెలియజేయాలని కోర్టు యొక్క ఆర్డర్లో ఉందనీ... అప్పటివరకు పాఠశాలని నడిపిస్తున్నామని ఆదేశాల ప్రకారం మాకు కచ్చితంగా పర్మిషన్ వస్తుందని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తెలిపారు డీఈఓ నుండి ఎలాంటి పర్మిషన్ రాకుండ మీరు ఇలా పాఠశాలని నడపడం కరెక్ట్ కాదని స్పష్టమైన ఆదేశాలు వచ్చేవరకు మీరు పాఠశాలను మూసి ఉంచాలి అని రన్ చేయకూడదని విద్యార్థి సంఘాలు తెలిపారు ఏదైనా స్పష్టమైన ఆదేశాన్ని విద్యాశాఖ కాలయాపన చేయడం చేయడం ఏ మిటన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి తెలుగూ నాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పుట్ట భాస్కర్, పి డి ఎస్ యు (ఎస్) బాలరాజు, టి ఎస్ పి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## 24వ జాతీయస్థాయి జూనియర్ వూషూ

క్రీడా పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులు




**నిజామాబాదు స్పోర్ట్స్ ప్రజాజ్యోతి జులై 08:** ఈ నెల 01 నుండి 06 తేదీ వరకు మన తెలంగాణ రాష్ట్రంలో వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియం లో 24వ జూనియర్ జాతీయా స్థాయి వూషు క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మొత్తం 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు, 3 యూనిట్స్ లు కలిపి 1000 మంది క్రీడాకారులు పాల్గొనగా మన తెలంగాణ రాష్ట్రం నుండి 60 మంది వివిధ వయస్సు మరియు వివిధ బరువుల విభాగాలల్లో మన రాష్ట్ర క్రీడాకారులు పాల్గొని మొత్తం 25 పతకాలు సాధించారు, ఇందులో 1 బంగారు పతకం, 2 రాజత పతకాలు, 23 కాంశ్య పతకాలు సాధించారు. ఈ పతకాలు సాధించిన క్రీడాకారులను స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ చైర్మన్ . శివ సేన రెడ్డి మరియు స్పోర్ట్స్ డైరెక్టర్ వి సి మరియు ఎం. డి వి సోనీ భాలా దేవి మరియు వుషు అసోసియేషన్ అఫ్ ఇండియా సి ఈ ఓ సోహైల్ అహ్మద్ చేతుల మీదుగా పతకాలు అందుకొన్నట్లు తెలంగాణ వుషు కోచ్ మహమ్మద్ అవైస్, వేముల సతీష్, జావీద్ లు తెలుపారు. ఈ 24వ జాతీయా స్థాయి వుషు క్రీడా పోటీలను అతితులుగా విచ్చేసినటువంటి తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ పత్యేక్షంగా విక్షించారు. మరియు ఈ వుషు మర్శల్ ఆర్ట్స్ క్రీడా స్పోర్ట్స్ కోటా విభాగంలో ఎంతగానో ఉ పయోగపడుతుందాని మరియు ఇప్పుడు ఉన్న సమాజంలో అమ్మాయిలకు ఆత్మ రక్షణ విద్యగా ఎంతగానో ఉపయోగపడుతుందని కొనియాడారు. పతకాలు సాధించిన క్రీడాకారుల వివరాలు. 1. హాసిని - బంగారు పతకం 2. వెంకట్ రెడ్డి - రజత పతకం3. వరుణ్ రెడ్డి - రజత పతకం 4. షేఖ్ ఆయన్ - కాంస్య పతకం 5. మొహమ్మద్ అబ్దుల్ ఉమేర్ - కాంస్య పతకం6. కొండాపురం చర్విక్ తేజ - కాంస్య పతకం 7. సోహా తబస్సుం - కాంస్య పతకం 8. కె. లహరి - కాంస్య పతకం 9. షేఖ్ ఆయన్ - కాంస్య పతకం 10. ఫారియా ఖానమ్ - కాంస్య పతకం 11. ఆకాష్ తోమార్ - కాంస్య పతకం 12. ఐనేని ఉజ్వల్ - కాంస్య పతకం 13. యువికా తోమార్ - కాంస్య పతకం 14. జి. పూజిత - కాంస్య పతకం 15. పి. కార్తిక్ - కాంస్య పతకం 16. కొండాపూరం చర్విక్ తేజ - కాంస్య పతకం 17. %చీ%. వరుణ్ రెడ్డి - కాంస్య పతకం 18. అంకిత్ భాంబు - కాంస్య పతకం 19. కె. కిషోర్ - కాంస్య పతకం 20. కె. లహరి - కాంస్య పతకం 21. అనన్య - కాంస్య పతకం 22. జి. శ్రీహంత్ - కాంస్య పతకం 23. ఫారియా ఖానం - కాంస్య పతకం 24. షేక్ ఆయాన్ - కాంస్య పతకం 25. మహమూద్ అబ్దుల్ ఉమర్ - కాంస్య పతకం ఈ కార్యక్రమంలో పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి పేరు తెచ్చిన క్రీడాకారులకు మరియు శిక్షకులకు, వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మెంబర్స్ షబ్బీర్, ముఖేష్ జీ, శంభు సేథ్, ఆరిఫ్, ఈ కార్యక్రమ విజయానికి ఎంతగానో కష్టపడి తమ వంతు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రా అధ్యక్షులు ఎస్ ఆర్ ప్రేమ్ రాజ్ , రాష్ట్ర జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఒమర్ తరుపున ప్రత్యేక అభినందనాలు తెలిపారు.

## ప్రతి మహిళ సంబరాలలో భాగస్వామ్యం కావాలి



**కమ్మర్‌పల్లి జులై 8,ప్రజా జ్యోతి.** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా కమ్మర్పల్లి మండల పరిధిలో ఉన్న ప్రతి ఒక్క మహిళను సంబరాల్లో భాగస్వామ్యం చేయాలని కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య పేర్కొన్నారు. మంగళవారం కమ్మర్పల్లి ఐకెపి శిక్షణ కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని తీసుకువచ్చిందని ఇందులో భాగంగా భారీ స్థాయిలో మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడంతో పాటు వడ్డీ రాయితీ సైతం మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మహిళా సమాఖ్యల చేత పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా యూనిఫామ్ తయారీ పాఠశాల మరమ్మత్తుల వంటి కార్యక్రమాలను సైతం చేపడుతుందని వివరించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్క మహిళ ఐకెపి సంఘాల్లో చేరాలని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకాలను ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమల కార్యదర్శి వాసవి కోశాధికారి రోజా రాణి ఉపాధ్యక్షురాలు సహాయ కార్యదర్శి సిసిలు వర్ధన్ శ్రీనివాస్ నవీన్ కుమార్ భాగ్యలక్ష్మి అలేఖ్య సిబ్బంది అనసూయ ధనలక్ష్మి సత్తెమ్మ గ్రామ సమాఖ్యల ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.

## మద్దుల్ తాండలో ఘనంగా శీతల్ పండుగ



**ధర్పల్లి,జులై 08 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మద్దుల్ తాండలో గిరిజనులు శీతల్ మాతను ఆరాధిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆ ప్రతిమలకు జాజిరంగు పూసి, అందంగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. సాంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. కొన్ని పప్పు దినుసులతో తయారుచేసిన గాంగ్రి అనే పదార్థాన్ని చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా బంజారా తండా పెద్దమనిషి దత్తు నాయక్ మాట్లాడుతూ శీతాల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామని ఆయన తెలిపారు. శీతల్ పండుగ రోజు పూజలు చేయడంతో ఆవులకు ఎలాంటి రోగాలు రావని మేము నమ్ముతామని ఆయన అన్నారు. శీతాల్ పండుగను జరుపుకోవడం వలన వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉంటారని చెప్పారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో మొదటి వారంలో నిర్వహిస్తామన్నారు. ఈ పండగ మా పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాముల నాయక్, కరోబార్ లచ్చిరాం, జిల్లా మార్కెటింగ్ డైరెక్టర్ మంగ్యా నాయక్, రవీందర్ నాయక్, రమేష్ నాయక్, మహిళల తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



కొమురవెల్లి జులై 8,(ప్రజాజ్యోతి) ఈనెల తొమ్మిదో తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు కొమరవెల్లి శాఖ సమావేశం సార్ల నరసింహులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అతి తక్కువ సీట్లతో మూడోసారి అధికారులకు వచ్చిన మోడీ ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాలరాస్తూ బడ కార్పొరేట్ సంస్థలైన ఆదాని అంబానీలకు అధిక లాభాలు సమకూర్చే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులకు ప్రమాదంగా ఉన్నటువంటి ఈ యొక్క లేబర్ కోడ్లను తీసుకువచ్చి తిరిగి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసి బడా కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని వేలాది పరిశ్రమలు మూతబడి లక్షలాది కార్మికులు నడిరోడ్డున పడ్డారని, సంఘం పెట్టుకునే హక్కు ,సమ్మె చేసే హక్కు లేకుండా రానున్న కాలంలో కార్మికులను ఉక్కుపాదంతో మోపే చట్టాలను తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్యక్రమం మోడీ చేస్తున్నాడని ఆయన అన్నారు సిఐటియు మరియు కార్మిక సంఘాల పోరాట ఫలితంగా అనేక హక్కులు సాధించుకున్నామని ఆ హక్కులను నిర్వీర్యం చేస్తున్న నరేంద్ర మోడీ విధానాలకు నిరసనగా ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు యావత్ కార్మిక వర్గం మోదీ ప్రభుత్వం ఆలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక రైతన్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి తాడూరు రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి శాఖా కార్యదర్శులు సార్ల యాదయ్య ఆరుట్ల రవీందర్ శాఖ సభ్యులు మేకల కృపాకర్ జ్యోతి లింగంపల్లి మల్లయ్య గూడెం ఎల్లయ్య పుట్ట అంజయ్య గాంధారి శ్రవణాచారి తదితరులు పాల్గొన్నారు

# 8 గంటల పని కొనసాగించాలి

- లేబర్ కొడులు రద్దు చేయాలి
- దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేద్దాం
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య




మర్కూక్ జులై 08(ప్రజాజ్యోతి ) 8 గంటల పని కొనసాగించాలని, మహిళలను రాత్రిపూట పనులు నిరసిస్తూ, లేబర్ కోడులు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా 9న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు కర్కపట్ల పారిశ్రామిక వాడలో పరిశ్రమల వద్ద సమావేశాలను నిర్వహించి సమ్మె కరపత్రం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12గంట ల పని అమలు జరిగేలా చట్టం చేసిందని, మహిళలు కూడా రాత్రి కూడా పనిచేసే విధంగా కోడులో రాయడం జరిగిందని అన్నారు కాంట్రాక్ట్ కార్మికులకు యజమానికి సంబంధం లేకుండా కాంట్రాక్టర్ కి వదిలేసిందని దీంతో కార్మికులు వేతనాలతో పాటు ఇప్పటివరకు అమలు జరిగిన ఈఎస్ఐ పిఎఫ్ గ్రాడ్యూటీ చట్టపరమైన సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. 50 మంది వరకు ఎలాంటి కార్మిక శాఖ అనుమతి లేకుండా కాంట్రాక్టు పనిచేయవచ్చని అన్నారు కార్పొరేట్ కంపెనీలకు లాభాలు పెంచడం కోసం పేదలుగా ఉన్న కార్మికుల్ని బలి పశువులుగా మార్చి వేసిందని అన్నారు ప్రస్తుతం చట్టాలు ఉన్నప్పుడే కరికపట్ల పారిశ్రామిక వాడాలో పరిశ్రమల్లో కనీస వేతనాలు, ఈఎస్ఐపీఎఫ్ అమలు జరగడంలేదని అన్నారు వేతనాలు ఇవ్వకుండా వేధింపులకు పాల్పడడం జరుగుతుందని తెలిపారు. 1979 వలస కార్మిక చట్టం అమలు చేయకుండా పరిశ్రమ యజమాన్యాలు మోసం చేస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేష్ వెంకటేష్ నవీన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు, ఇంటి యజమానులకు అండగా ఉంటా

– జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



చేర్యాల జూలై8(ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరం గడిచిన తర్వాత ఇటీవల కాలంలో అదనంగా 5 పీట్ల స్థలం వదిలిపెట్టాలని మార్కింగ్ చేసి ఇంటి యజమానులను భయభ్రాంతుల గురిచేస్తున్న నేషనల్ హైవే అధికారులు, మున్సిపల్ అధికారుల తీరుపై గత రెండు రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న క్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మంగళవారం సిపిఐ నాయకులు చేర్యాల పట్టణంలో నెలకొన్న రోడ్డు సమస్యలపై వినతి పత్రం సమర్పించి వివరించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జాతీయ రహదారి ఎన్. హెచ్ డీఈ రాజారామ్ తో చరవాణిలో మాట్లాడారు. ఎంతో కష్టపడి ఇబ్బందులతో ఇండ్లు నిర్మించుకున్నారని రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోతున్న చిరు వ్యాపారులకు ఇంటి యజమానులకు సహకరించాలని, గత సంవత్సరం క్రితం 45 ఫీట్లు వదిలి పెట్టి నిర్మాణాలు చేపట్టారని వారిని ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేకు సిపిఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, ఆరుట్ల లింగం, చింతల రఘుమహారాజు లు ఉన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి
# వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





రాయపోల్,జులై8 ప్రజా జ్యోతి: దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడు చివరి స్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. దేశంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ఎవరు మర్చిపోరని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు పట్నం యాదగిరి,సీనియర్ నాయకులు గొల్లపల్లి మహేష్, మిద్దెల రాజు, స్వామి, చందు, అంజిరెడ్డి, ఎల్లం, పుర్ర నర్సింలు, తుడు%శీ% ప్రశాంత్, నీరుడి నర్సింలు, తూర్పు ఎల్లం, మహేష్, బాలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం

– యెలగందుల కృష్ణ – భద్రాచల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టమని
– రామకోటి రామరాజుకు ఘన సన్మానం



గజ్వేల్ ప్రజాజ్యోతి జూలై 08 : భద్రాచల కల్యాణానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత యెలగందుల కృష్ణ దంపతులదే అని తిరికి రామయ్య కళ్యాన ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి శేష వస్త్రాలను మంగళవారం నాడు యెలగందుల కృష్ణ దంపతులకు అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా %వీజూ% యెలగందుల కృష్ణ మాట్లాడుతూ రామకోటి రామరాజు ద్వారా భద్రాచల సీతారాముల కల్యాణనికి గోటితో ఓలిచే అందించే భాగ్యం కలిగిందని అలాగే తిరిగి ఆ కళ్యాన రామయ్య తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అన్నారు. లక్షల మంది భక్తులకు తిరిగి రామయ్య తలంబ్రాలు అందించడం రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘం అని ఘనంగా సన్మానించారు.

# నర్మెట్ట గ్రామంలో డ్రైడే కార్యక్రమం





సిద్దిపేట ( ప్రజా జ్యోతి) ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి వన మహోత్సవంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి దేవకి దేవి నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో మొక్కలు నాటరు డ్రైడే నిర్వహించి గ్రామస్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహ కల్పించారు అనంతరం హెూటల్ యజమానులకు ప్లాస్టిక్ వాడుతున్నందున ఫైన్ వేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి ముగ్గు పోయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప పంచాయతీ కార్యదర్శి సురేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోతకాని కనకయ్య కొమ్మూరి రాజిరెడ్డి బందారం పద్మ, నర్సింలు పుప్పాల రాధ రాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ అధికారులు, ఆశా వర్కర్లు కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు

## మహిళా సంఘాల అభివృద్ధి
# దిశగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 8 వెల్దుర్తి మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మండల సమైక్య కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమస్త గత నిర్మాణం, ఆర్థిక చేకూర్పు, వ్యవసాయం జీవనోపాదులు, వ్యవసాయేతర జీవనోపాదులు. మైక్రో ఎంటర్ప్రైజెస్, జెండర్ మొదలైన అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రూప, కార్యదర్శి సోనీ, కోశాధికారి భాగ్యరాణి. జెండర్ పాయింట్ పర్సన్ ముక్తా బాయ్, ఏపీఎం శంకరయ్య, సీసీలు సత్యం, యాదగిరి, శ్రీనివాస్, రజిత, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఏ లు పాల్గొన్నారు.



# నూతన ఎస్సై మానసను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు



రాయపోల్,జూలై8 ప్రజాజ్యోతి: రాయపోల్ మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలుచేళపట్టిన కె మానస ను రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ ని కలిసినవారిలో తుడు%శీ% నర్సింగరావు, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణి




మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 08: 2025–26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలకు పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్ మరియు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.అందులో భాగంగా మంగళవారం ప్రాథమిక పాఠశాల మద్దుల్వాయి లో పోషకుల సమావేశంలో మండల విద్యాధికారి మధుమోహన్ మరియు ఏఏపీసీ చైర్మన్ సాయమ్మ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం జరిగింది. పాఠశాలలో గత సంవత్సరం కంటే విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అభినందించారు.

## తకియ హజరత్ సయ్యద్ బూర్హాన్
# అలీ షాహ్ ఆవరణలో ఘనంగా మొహరం



జహీరాబాద్, జూలై 08( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా శాసనసభ పురపాలక సంఘం పరిధిలోని తకియ ఆవరణలో మొహరం నెల 5వ తేదీ నుండి ఘనంగా జాతర కొనసాగు తుంది. ఇందులో భాగంగా ముఖ్యంగా మొహర్రం నెల పదో 11వ తేదీ రోజున జహీరాబాద్ పట్టణంలో గడి నుండి హజ్రత్ హుస్సేని భాష, హజ్రత్ జుల్ఫేఖర్ అలీ పీర్లను ఊరేగిస్తూ హజ్రత్ సయ్యద్ బుర్హాన్ అలీషా మరియు చాంద్ పీర్లు ఆవరణలో ముగించడం జరుగుతుంది. అనంతరం మొహరం 11వ తేదీ రోజున హజరత్ సయ్యద్ బూర్హాన్ అలీషా దర్గా ఆవరణలో పెద్ద ఎత్తున జాతర కొనసాగుతాది, అదే విధంగా కులమతాలకు అతీతంగా భక్తులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గత ఎన్నో సంవత్సరాల నుండి సాంప్రదాయాల ప్రకారంగా కొనసాగిస్తున్న దర్గా, ముతవల్లి వో సజ్జధ నషీన్ సయ్యద్ ఇక్బాల్ షా బ్రదర్ ముతవల్లి సయ్యద్ జమీర్ షా ఆధ్వర్యంలో జాతర కొనసాగిస్తారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని పీర్లకు మొక్కులు చెల్లించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి తమ కోరికలు కోరుతారు. ఈ జాతరలో ప్రజలు కులమతా లకు అతీతంగా పాల్గొంటారు. కార్యక్రమంలో సయ్యద్ ఇంతియాజ్ షాహ్, సయ్యద్ సాదిక్ అలీషా, సయ్యద్ ఫర్దిన్ షా సయ్యద్ ఫహద్ షా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట స్టేడియం నిధులు ఏమయ్యాయి?

- 50 లక్షల పనులు జరిగాక ఎలా వెనక్కి వెళ్ళింది
- నేటి అధికార నాయకులకు టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు తెలియకపోవడం విచిత్రం
- స్టేడియం అడిగితే ఆటలతో పని లేదు అంటున్నారు
- ముఖ్యమంత్రి క్రీడా పాలసీ ఇక్కడ అవసరం లేదా
- క్రీడలపై నాయకులఅర్థాలే వేరుగా ఉన్నాయి
- స్టేడియం స్థలం గురించి అడిగితే ఇంటిగ్రేటెడ్ వద్దంటారా అంటున్నారు
- 8 సంవత్సరాల క్రితం నిధులతో పాటు స్థలం ఏర్పాటయింది
- నిధులు వెనుక పోవడానికి కారణం ఎవరు తెలవాలి అంటున్న క్రీడా సంఘాలు
- ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు స్థలం పోయినా కొత్త స్థలంలో నిధులు తెచ్చి నిర్మించాలి
- అపవాదులు వేసి క్రీడలపై చిన్న చూపు తగదు
- స్థానిక అధికార నాయకులు స్టేడియం ఎమ్మెల్యే క్రీడల మంత్రికి తెల్పాలి



ప్రజా జ్యోతి రామయంపేట్ జూలై 8 రామాయంపేట పట్టణానికితో పాటు మెదక్ నర్సాపూర్ గత ఎనిమిది సంవత్సరాల క్రితమే రెండు కోట్ల 62 లక్షల నిధులతో మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి మెదక్ ఇందిరా గాంధీ నిర్మించి దానినీ రాష్ట్రస్థాయి క్రీడలకు జాతీయ స్థాయి అనుకూలంగా క్రీడలకు నాయకులు కృషి చేశారు రామాయంపేట పట్టణంలో నేటి ఐదు ఎకరాల చదును చేసి స్టేడియం నిర్మించడానికి పనులు కూడా మొదలుపెట్టారు ఇందుకోసం గుట్టగా ఉన్న ఈ ప్రాంతాన్ని జెసిపి లతో మట్టిని తొవ్వడం ప్రారంభించి 50 లక్షల కాంట్రాక్టర్ కు సహకరించకపోవడంతో సదర్ కాంట్రాక్టర్ పనిని వదిలేసి నా డబ్బులు నాకు ఇవ్వండి అని ఇచ్చిన కాడికి తీసుకొని వెళ్ళిపోయాడు ఆరు సంవత్సరాలుగా ఆ స్థలం స్టేడియం స్థలంగా నిలిచిపోవడం ఎన్నోసార్లు క్రీడల సంఘ తరపున వార్తలు ఎమ్మెల్యే నాయకులు వచ్చినప్పుడు కూడా ప్రస్తావించడం జరిగింది గత ఎమ్మెల్యేపనులు కొనసాగిద్దామని చెప్పడం పోవడం కూడా జరిగింది ప్రభుత్వం మారిన తర్వాత ఎమ్మెల్యేకు స్థానిక నాయకులకు కూడా విజ్ఞాపన పత్రాలు కానీ ఏమాత్రం సమాధానం రాకపోవడంతో ఎప్పటికైనా అయితుందని ఆశతో ఉన్న క్రీడా సంఘాలకు ఐదు ఎకరాల భూమిని ఇంటిగ్రేటెడ్ ఇవ్వడం జరిగింది మంచి పరిణామమే ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం స్టేడియం స్థలం త్యాగం అయినా పర్వాలేదు కనీసం నిధులు ఉన్నాయా లేవా అని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ప్రశ్నించగా నిధులు స్టేడియం వెనుకకు వెళ్ళిపోయింది అని తెలిపారు సరే మరునాడు ఇదే విషయం అధికార నాయకులను అడగగా నిధులు వచ్చినయా లేవా తెలవదు హాయంలో వెనక్కి వెళ్లాలని తెలిపారు ఇదంతా కూడా రెండు పార్టీల నాయకులకు క్రీడలపై చిత్తశుద్ధిగాని అంకితభావం లేదని తెలుస్తున్నది,రెండు కోట్ల 62 లక్షల రూపాయలు మంజూరై వాపస్ పోవడం శోచనీయమైన విషయమని క్రీడా సంఘాల ఆరోపిస్తున్నాయి ప్రభుత్వము ప్రకటిస్తేనే నిధులు అధికారికంగా ప్రకటించబడతాయి 50 లక్షల రూపాయలు స్టేడియం పనులు ఎలా కొనసాగాయి ఈ రూపాయలు ఎక్కడి నుండి కాంట్రాక్టర్కు అందజేశారు ఎవరి ఇంటి నుండి ఇచ్చేవి కావు కదా స్టేడియం ఇవ్వాల్సి ఉంటుంది నిధులు మంజూరు కానిది టెండర్ కాంట్రాక్టర్ ఎలా పనులు చేస్తాడు నిర్లక్ష్య వైఖరితో నాయకులు ఆడుతున్న నాటకమని ఏదిఏమైనా రామాయంపేటలో క్రీడలు ముందుకు పోవద్దని స్టేడియం ఊసేతితే ఆ స్థలం ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ఇచ్చాం కాబట్టి అన్న అడిగితే వారిపై పాఠశాల వద్దంటున్నారు అన్న అపవాది వేస్తున్నారు కూడా వీళ్లకు చిత్తశుద్ధి ఉంటే వేరే స్థలంలో వెంటనే వచ్చిన నిధులు వాడి స్టేడియం నిర్మించాలని క్రీడా సంఘాలు కోరుతున్నాయి కాకపోతే ఎమ్మెల్యే తో పాటు క్రీడల మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి నూతన స్టేడియం నిర్మించాలని క్రీడల సంఘాలు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాయి.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

– మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్
– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆవుసుల మల్లేష్



వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 8 వెల్దుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.వై ఎస్ ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా విద్యార్థుల జీవితాలు మార్చిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు అందించిన సంక్షేమ, అభివృద్ధి పనులను, సేవలను గుర్తు చేసుకున్నారు. వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, ఆయన్ని స్మరించుకుంటూ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాలా చెరువు శేఖ గౌడ్, నాలా చెరువు కిష్టాగౌడ్, కోదండ వెంకట్ గౌడ్, కొత్త ముక్తా బాయ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయెస్ఆర్ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, జులై 08 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక నేత తెట్టబావి ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు వారు ముఖ్య అతిదులుగా హాజరై రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసిన వారు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను వివరిస్తూ ఆయన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ భగవంతు రెడ్డి, సెంట్ ఆందోని ప్రిన్సిపల్ జీవన్ , నాయకులు నర్సింలు ముదిరాజ్, వనం ఆంజనేయులు, ఏం.కనక రెడ్డి, ప్రభాకర్ , జగదీష్ , శరత్ రెడ్డి, ఎల్లారెడ్డి,శంకర్ రెడ్డి,డి తిరుపతిరెడ్డి, కనకయ్య, చారి, సాల్మాన్, గజేంద్ర రెడ్డి, మైపాల్ రెడ్డి ,ఎండి మౌలానా, సులోచన, ప్రభావతి, మేరీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు

- బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రౌడీ షీటర్లకి ఏసీపీ కౌన్సెలింగ్



**బాలానగర్, జులై 08 (ప్రజాజ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి, సీఐ నర్సింహ రాజు తోకలసి కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న బోనాలు వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 8 మంది రౌడీషీటర్లకు సస్పెక్ట్ షీటర్లకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఏసిపి నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే బోనాలు పండుగ వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్ ఎత్తివేసే అవకాశం ఉందని ఆఫర్ ఇచ్చారు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు ఏసీపీ హితవు పలికారు. ఎస్ఐలు సరళ, వినోద్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మెడివిజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

- ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు



**కుత్బుల్లాపూర్, జులై 08 (ప్రజా జ్యోతి) :** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి అన్నారు. కూకట్ పల్లి మెడివిజన్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీలో ఉచిత కంటి శిబిరాన్ని డాక్టర్ రీనా తోకలసి సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి ప్రారంభించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో కళ్ళ యొక్క క్లినికల్ పరీక్ష, కంటి రక్షణకు సలహా, కంటి వ్యాధుల నివారణ, కంటి చూపు తనిఖీ వంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 200 మంది కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రీనా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొవాలని అన్నారు. అనంతరం కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి మాట్లాడుతూ నిరుపేదలు నివసించే ప్రాంతాలలో ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్ననీ, తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని వారు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట జూలై 8 (ప్రజాజ్యోతి) :** కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం ఆకస్మికంగా చనిపోయిన నారని హంసమ్మ కుటుంబానికి కేశంపేటకు చెందిన ఎల్ఐసి అడ్వైజర్ సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ రూ. 5 వేల రూపాయలు మృతురాలు కుటుంబానికి అందజేసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి రమణ గౌడ్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ, పగడాల ఆంజనేయులు, కోట చందు, సాకలి రాములు, గంజి చంద్రయ్య, నారని శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి

- ప్రజల చిరస్మరణీయంగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్





**కూకట్ పల్లి, జులై 08 (ప్రజాజ్యోతి) :** ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. కేపిహెచ్బి కాలనీ బస్టాండ్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్, బాలానగర్ డివిజన్, అల్లాపూర్ డివిజన్ బాలాజీ నగర్ హాలో కృష్ణ రాజ్పుత్ ఆధ్వర్యంలో, బాలానగర్లో నాగిరెడ్డి ఆధ్వర్యంలో, అల్లాపూర్ మస్తాన్ రెడ్డి రంగారావు ఆధ్వర్యంలో ప్రాంతాల్లోనూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి రమేష్ నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారత్ మానవ హక్కుల సంస్థకు నేషనల్ జాయింట్ సెక్రెటరీగా జింక దీపక్ ముదిరాజు నియామకం





**కుత్బుల్లాపూర్ జులై 8(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజుల రామారం లో భారత్ మానవ హక్కుల సంస్థ చైర్మన్ ఎన్ కృష్ణారెడ్డి ఆఫీస్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో భారత్ మానవ హక్కుల సంస్థకు జాతీయ జాయింట్ సెక్రటరీగా జింక దీపక్ ముదిరాజును నియమించి శాలువాతో సత్కరించి నియామక పత్రం గుర్తింపు కార్డు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జింక దీపక్ ముదిరాజు మాట్లాడుతూ నాకు అప్పగించినటువంటి ఈ పదవికీ న్యాయం చేకూర్చి ముందుకు తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జింక శ్రీకాంత్ ముదిరాజు, టెంపుల్ ప్రొటెక్షన్ జాకోర్ జ్యోతి, స్టేట్ మహిళా విభాగం ఘట్టం అనిల్ కుమారి, శ్యాం కుమార్ ముదిరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బోయ చెన్నయ్యఆధ్వర్యంలో జిల్లేడు చౌద్దరిగూడ మండలం వీరన్నపేట్ గ్రామంలో బీసీ సేన పురుషుల గ్రామ కమిటీ ఎన్నిక

**ముఖ్య అతిథులుగా జిల్లేడు చౌద్దరిగూడ మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్, కొందుర్గ్ మండలు అధ్యక్షురాలు అనిత గౌడ్,కొందూర్ మండల అధ్యక్షులు రమేష్**



**షాబాద్ జులై 08 (ప్రజాజ్యోతి) :** మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య మాట్లాడుతూ గ్రామ గ్రామాన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు వీరన్నపేట్ గ్రామంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది బీసీల మందరం ఏకతాటి పైకి వచ్చి రాజకీయంగా ఎదగాలని అన్నారు కొందూరు మండల అధ్యక్షులు రమేష మాట్లాడుతూ తెలంగాణలో రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్క బీసీల మందిరం ఐకమత్యంగా ఉండి పార్టీలకతీతంగా పనిచేద్దామని కోరారు,జిల్లేడు చౌదరిగుడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ మాట్లాడుతూ మన బీసీలు ఏ పార్టీ నుంచి ఎన్నికల బరిలో ఉన్న బీసీలందరం పార్టీలకతీతంగా వారికి మన బీసీల మద్దతు ఇస్తూ రాజకీయంగా ఎదగడానికి దోహదం చేయడమే మన బీసీ సేనముఖ్య ఉద్దేశమని అన్నారు. బీసీ సేన నూతన గ్రామ కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా ఇరప్పల సంజయ్య ఉపాధ్యక్షులుగా దివిటి యాదయ్య రహీమ్ ప్రధాన కార్యదర్శిగాపరిగి శివకుమార్ కార్యదర్శులుగా ఆనంద్ గౌడ్ కుమ్మరి యాదయ్య,కోశాధికారిగా మంగలి నరసింహులుకార్యవర్గ సభ్యులు కావలి కృష్ణయ్య చాకలి యాదయ్య చర్కం బాలయ్య ఎండి యూసుఫ్ యాదగిరి గౌడ్ లక్ష్మయ్యలను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు. జిల్లేడు చౌదరిగుడా మండల ఉపాధ్యక్షులు అమృతం దామోదర్ చౌదర్ గూడా గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ర రాజు. నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ప్యాట శ్రీకాంత్ వీరన్నపేట్ గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

- ప్రతీ పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి వైయస్ఆర్
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, జులై 08 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైఎస్రాజశేఖరరెడ్డి 76వ జయంతి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై కేక్లు కట్ చేసి, వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన, అనంతరం రక్తదాన శిబిరంలో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎన్నికల్లో ఓటమి ఎరుగని మహానేత అని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతు జన బాంధవుడు అని, ఆయన హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 2003 లో రాష్ట్ర వ్యాప్తంగా మండుటెండలో దాదాపు 1450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, పాద యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, నిరుపేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు,పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంటు, రైతులకు రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని దక్కించుకున్నారని అన్నారు. ఆయన పేదల సంక్షేమమే లక్ష్యంగా తన ఆఖరి శ్వాస వరకు పరితపించిన జన హృదయ నేత అని, తను భౌతికంగా లేకపోయిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, గూడెపు నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, రేష్మా, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, అరవింద్ రెడ్డి, మాట్టే ప్రసన్న, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, భారతమ్మ, గుండా జ్యోతి, ఏఎంసీ డైరెక్టర్లు ఫణికుమార్, జమీల్, అరుణ్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, కరుణాకర్ నాయుడు, కొప్పిశెట్టి దినేష్, మధు మోహన్, అనిల్ యాదవ్, సుంకన్న, విట్టల్ రెడ్డి, భరత్, పొడుగు అప్పారావు, మహేందర్, పల్లపు వేణు, కొండల్ రెడ్డి, జహింగిర్, జిట్టా సునీల్ యాదవ్, మేకల మైకేల్, అక్బర్, శేఖర్ గజానంద్, కలికోట మహేష్, బాల్ రాజ్, శంకర్, జల్లా శివ, నజీర్, జిబిన్, బాలయ్య, వైయస్ఆర్ అభిమాన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివేక్‌నగర్ శ్మశానవాటికను పరిశీలించిన బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు



**కూకట్ పల్లి, జులై 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ ప్రతిరోగుల వివేక్ నగర్లో ఉన్న స్మశానవాటికను మంగళవారం బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా అక్కడి వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించి, శ్మశానవాటికలో గల సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. స్థానికులు ఈ సందర్శనపై సంతోషం వ్యక్తం చేస్తూ, కార్పొరేటర్ స్పందనతో సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎరువులకు కూడా కరువేనా ఈ ప్రభుత్వంలో

- రైతు గోస పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.
- రైతులకు ఇచ్చిన హామీల అమలులో పూర్తి వైఫల్యం
- మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్ , జులై 8,(ప్రజాజ్యోతి) కాంగ్రెస్ పాలనలో ఎరువులకు కూడా కరువు ఉండడం విచారకరం అని మాజీ జిల్లా పరిషత్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జిల్లాలో రైతులు ఎదురుకుంటున్న యూరియా సమస్య కొరత తీర్చాలని, పెంచిన యూరియా బస్తా ధర తగ్గించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ %ఁ% దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతుల దుస్థితి అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ పాలన రైతు పక్షపాతి గా ఉంటే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి పాలన రైతులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుంది



అన్నట్లుగా పాలన సాగుతుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేసి బీడు వారిన నేలలను సిరుల మాగానిగా మార్చారాని అలాంటి కాళేశ్వరం పైన అసత్య ప్రచారం చేస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపు కుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి ఎరువులు, సాగు నీరు, 24 గంటల ఉచిత కరెంట్, రైతు భరోసా, రుణమాఫీ, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుకు కష్టం రాకుండా చూసి రైతుల కన్నీరు తుడిచిన రైతు బాంధవుడు కేసీఆర్ అని కొనియాడారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రుణమాఫీ పూర్తి చేయకుండా, భరోసా రెండు పంటలకు ఎగగొట్టి, సకాలంలో యూరియా అందించకుండా రైతులను అరిగోస పెడుతుందన్నారు.కాంగ్రెస్ అంటేనే కరువు అనే మాటను నిజం చేస్తూ, ఆఖరికి ఎరువుల కరువు కు కూడా కాంగ్రెస్ కేరాఫ్ గా నిలిచిందని ఏద్దేవా చేశారు.గత ప్రభుత్వం లో రైతుల కళ్లలో ఉన్న ఆనందం, నేడు ఈ ప్రభుత్వం పాలనలో కన్నీళ్లను మిగిలిస్తుందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2 లక్షల కోట్లు అప్పు చేసింది,అంటే నెలకి 10 వేల కోట్ల చేసి ఒక్క ప్రాజెక్ట్ కట్టలే ఒక్క కొత్త పథకం అమలు చేయలేదు.రైతు కంట తడి పెట్టించినా ప్రభుత్వం మనుగడ సాధించలేదని మండి పడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రం ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని, ఎరువుల ధరలు తగ్గించాలని, రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ మండల అధ్యక్షులు ఆనంద్ రావు తమ్మ గంగాధర్ ఏలేటి అనిల్ బర్లం మల్లేష్ తెలు రాజు మాజీ సర్పంచ్ లు బర్ర ప్రవీణ్ నదేం శంకర్ గంగాధర్ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు శీలం ప్రవీణ్ శ్రీధర్ రెడ్డి గంగారెడ్డి ప్రశాంత్ రావు ముత్తయ్య హరీష్ సన్నిత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.జీ. రామ్ హెల్త్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

జగిత్యాల్ టౌన్,జులై 8, (ప్రజాజ్యోతి) జగిత్యాల పట్టణంలో స్థానిక టౌన్ హాల్ లో ఎల్.జీ. రామ్ హెల్త్ కేర్ సొసైటి ,అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన హెల్త్



క్యాంప్ లో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ట్రస్ట్ ఫౌండర్ ఎల్ రమణ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయం అని తాను మొదట్లో ట్రస్ట్ సభ్యుల్లో ఒకర్ని అని గుర్తు చేశారు.సమాజం లో ఉన్నత స్థానం లో ఉన్న వారు సేవా కార్యక్రమాలు చేయటం వల్ల ప్రజల్లో గుర్తింపు పొందుతారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి ప్రాముఖ్యం కల్పిస్తున్నారు ముఖ్యమంత్రి. ఈ కార్యక్రమంలో డా.నరేందర్ రావు, ముప్పాళ్ళ రామచందర్ రావు, మున్ను ఎల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం, ట్రస్టు సభ్యులు గట్టు సతీష్,సాగర్ రావు,బాలే శంకర్,మల్లారెడ్డి,రాము,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల,జులై 8(ప్రజాజ్యోతి) జగిత్యాల రూరల్ మండలం సర్గింగాపూర్ గ్రామంలో 35 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం 13 లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. గ్రామంలో పోచమ్మ,హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక



పూజలు నిర్వహించారు,అంబేద్కర్,చాకలి ఐలమ్మ, ఛత్రపతి శివాజీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వం లో గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట.మాస్టర్ ప్లాన్ తో రైతుల భూములకు ఎట్టిపరిస్థితుల్లో నష్టం కానివ్వం.
కొందరు స్వలాభం కోసం రెచ్చ గొట్టే ప్రయత్నం చేస్తారు వారి మాటలు నమ్మవద్దు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా గ్రామ అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరు చేస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డు లు మంజూరు చేశాం.ప్రజల ఆహార భద్రత అమలుకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.ఉచిత కరెంట్,సబ్సిడీ సిలిండర్,ఉచిత బస్,మహిళ సంఘాల ఆర్థిక బలోపేతం అనేక కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి.మెడికల్ కాలేజీ నిర్మాణ పనులకు 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది.50 కోట్ల తో జగిత్యాల పట్టణం అభివృద్ధి.అర్బన్ హౌసింగ్ కాలనీకి 20 కోట్ల నిధులు మంజూరు.5 కోట్ల తో టి ఆర్ నగర్ వద్ద ఏటీసీ కేంద్రం నిర్మాణం దాదాపు పూర్తి అయింది.యువత ఉపాధికి,వృత్తి నైపుణ్యానికి చాలా ఉపయోగం అన్నారు.

## జగిత్యాల లో ఇందిరా మహిళా శక్తి సంబురాలు

జగిత్యాల టౌన్,జులై 8, (ప్రజాజ్యోతి) జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయం లో రూరల్, అర్బన్ మండలాల అన్నపూర్ణ, అక్షర మండల సమాఖ్య ల ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెర్ప్ ఎపిడి సునీత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ లో మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం బృహత్తరమైన పథకాలను ప్రవేశ పెడుతూ మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్న సందర్భంగా మంగళవారం రోజున ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.
2 మండలాల్లో ఆయా గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు,యూనిట్ల విజయవంతం గా చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆయా మహిళా సంఘాల సభ్యులు వారి విజయాలను సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా యూనిట్ లు నిర్వహిస్తున్న సభ్యులను శాలువా, జ్ఞాపి కలతో ఘనంగా సన్మానించారు.సెర్ప్ ద్వారా ఇంకా మిగిలి పోయిన మహిళలను, కిషోర్ బాలికలను, వృద్ధ మహిళలను, దివ్యాంగులను నాలుగు రకాలుగా సంఘాలు చేయాలని, ఇందుకోసం సిబ్బంది, గ్రామ సమాఖ్య సభ్యులు కృషి చేయాలని అన్నారు.అంతకు ముందు సంబురాలు యొక్క ముఖ్య ఉద్దేశం, సమాఖ్యల ప్రగతి, భవిష్యత్తు ప్రణాళిక పై చర్చించారు.
ఈ సమావేశం లో జిల్లా డి. పి. యం. విజయభారతి, మండల ఎపియం వి. గంగాధర్,సి. సి లు పి. గంగారాం, పి. విద్యాసాగర్, జి. శ్రీనివాస్, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ రాణి, సాహిత్య, రూరల్, అర్బన్ మండల సమాఖ్య ల అధ్యక్షురాళ్లు మారు. సత్తవ్వ, దేవేని. గంగభవాని, కార్యదర్శులు శ్రీలత, జమున, కోశాధికార్లు కవిత, సుమలత అన్ని గ్రామ లు గ్రామ సంఘం అధ్యక్షురాళ్లు లే, సిబ్బంది పద్మ, సురేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయులకు అటల్ టింకరింగ్ లాబ్ నిర్వహణ లో శిక్షణ

జగిత్యాల టౌన్, జులై 8, (ప్రజాజ్యోతి) జగిత్యాల జిల్లాలోని 6 పీ.ఎం. ఉన్నత పాఠశాలలకు మంజూరైన అటల్ ల్యాబ్ ల ఏర్పాటు జరుగుతున్నదని ఇందులో భాగంగా ఆయా పాఠశాలలకు ఇప్పటికే ప్రయోగ పరికరాలను సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఉ



టింకరింగ్ ప్రయోగశాలల నిర్వహణకై ప్రతి పాఠశాల నుండి ముగ్గురు భౌతిక శాస్త్ర,గణిత శాస్త్ర, జీవ శాస్త్ర ఉ పాధ్యాయులు (18 మంది ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ధరూర్ యందు 7,8 తేదీలలో జరిగిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ముగింపు సమావేశం లో జిల్లా ఇంచార్జి విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఒక్కో పాఠశాలలో 10 లక్షల రూపాయల వ్యయంతో అటల్ టింకరింగ్ పాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకొని తమ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.శిక్షణ కార్యక్రమ కోర్సు డైరెక్టర్,జిల్లా గుణాత్మక కోఆర్డినేటర్ అయిన కొక్కుల రాజేష్ మాట్లాడుతూ 6 పాఠశాలలకు అందించిన సైన్స్ సామాగ్రిని సక్రమంగా వినియోగిస్తూ విద్యార్థుల్లో 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందింప చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.కోర్సు కోఆర్డినేటర్గా వ్యవహరించిన జిల్లా సైన్స్ అధికారి అటల్ టింకరింగ్ ల్యాబ్ నోడల్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణ సంస్కృతి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం ఈ ప్రయోగశాలలు దోహదం చేస్తాయని,ప్రయోగాలు చేయడానికి, స్థానిక, ప్రపంచ సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఒక కార్య స్థలాన్ని అందించడం ద్వారా భారతదేశాన్ని జ్ఞాన ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చెందించడానికి దోహదపడతా యన్నారు. ఈ రెండు రోజుల శిక్షణలో టింకరింగ్ ల్యాబ్లో త్రీడీ ప్రింటింగ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రెసిస్టర్స్, డయోడ్స్, డు ఇట్ యువర్ సెల్ఫ్ కిట్స్ మొదలగు వాటిపై రెండు రోజులు హ్యాండ్ ఆన్ ఎక్స్పీరియన్స్ శిక్షణ పీచర్లు పొందారు.ఈ శిక్షణ ను బోధన లో ఉపయోగించి విద్యార్థులతో వినూత్న ప్రాజెక్ట్ లు చేయడం లో నైపుణ్యం కలిగించాలని ఉ పాధ్యాయులకు తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సామాగ్రి పంపిణీ చేసిన కేంద్రీయ బండార్ హైదరాబాద్ సభ్యులు మనోజ్ కుమార్, దేవేందర్ యాదవ్ ,రవీంద్రనాథ్ ,నరేష్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు.

## జ్యోతి రావు పూలే, అంబేద్కర్ భవన్ నిర్మాణానికై బిజేపి జిల్లా అధ్యక్షునికి వినతి.

హుజురాబాద్ టౌన్ జులై 08 (ప్రజా జ్యోతి): హుజురాబాద్ పట్టణంలో జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ భవన్ నిర్మించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి ని బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు వేల్పుల ప్రభాకర్ వినతి పత్రం అందజేశారు..2018లో మాజీ మంత్రి ఈటల రాజేందర్ నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసినప్పటి కి పునాది వరకు నిర్మాణం చేసి ఆపివేసినదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలకు పలుసార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేదన్నారు.రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్ళినప్పటికి ఎలాంటి ప్రగతి కనిపించలేదని, కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లి భవన నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బిజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు వేల్పుల ప్రభాకర్, టీఎస్ జనగణన హుజురాబాద్ డివిజన్ కమిటీ కన్వీనర్ మర్రి రవీందర్,అరికెళ్ల ఐలయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా వైఎస్ జయంతి

చొప్పదండి, జులై 8 (ప్రజా జ్యోతి): దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా





బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందాలని ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్ నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, తోటేటి డేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇప్ప స్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు పెరుక శ్రీనివాస్,ఎమండ్ల రాజమల్లు,హస్తంతు రెడ్డి,పాలూరి ప్రసాద్,జహంగీర్,కోలపూరి శ్రీకాంత్,పెద్ది శ్రీనివాస్,చిల్ల శంకర్, కల్లేపెల్లి ప్రేంకుమార్, బందారి రాజేష్, సామిడి శ్రీనివాస్,దొంత శ్రీధర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

కొనరావుపేట:జులై. 8(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8,300 కోట్ల పై చిలుకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. స్కాలర్షిప్ రాక ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు స్కాలర్షిప్ పై ఆధారపడి చదువుతున్నారు ఆ స్కాలర్షిప్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు, ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదని పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు ఉన్నత చదువులకు వెళ్లాలని విద్యార్థుల తల్లిదండ్రులు సర్టిఫికెట్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి రాష్ట్రంలో





నెలకొందని అన్నారు, ఇంతవరకు రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు, లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నవీన్, సాయి తేజ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ

కొనరావుపేట:జులై. 8(ప్రజాజ్యోతి) మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్లో దివంగత మాజీ ముఖ్య మంత్రి డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కొనరావుపేట మండల యూత్ కాంగ్రెస్



అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పదివేల విలువగల నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు రాజారి వెంకటేష్ ములిగె నవీన్ నక్క నవీన్ పోకాల వినయ్ గౌడ్ ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు

## సమాఖ్య కార్యాలయంలో మహిళా శక్తి సంబరాలు

చొప్పదండి, జులై 8 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య, ఏపీఎం నర్మద సన్మానించారు. కుర్మపల్లి లో



అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన కమిటీ సభ్యురాలు అపర్ణ, రేవెల్లి ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యురాలు సునన్య, భూపాలపట్నం కు చెందిన లావణ్యను సన్మానించారు. మహిళా శక్తి సంబరాలలో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం ప్రగతి, ఈ సంవత్సరం ప్రణాళికల గురించి సమీక్షించారు. కార్యక్రమంలో ఎపీఎల్ఓ రవికుమార్, డిపిఎం వేణుగోపాల్, ఏపీఎం నర్మద, ఏపీఎం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా:వైయస్ జయంతి వేడుకలు

కోనరావుపేట: జులై. 8(ప్రజా జ్యోతి) దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఒక రూపాయికి కిలో బియ్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ విద్యార్థులకు ఫీజు రిమెంబర్స్ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచారని



కొనియాడారు అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు ఆయన చేసిన కృషితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ రెడ్డి నాలుక సత్యం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదాల లింబయ్య మేకల ప్రభాకర్ సీనియర్ నాయకులు మూడం ప్రదీప్ మధుకర్ రెడ్డి బుర్ర రవి ములిగ నవీన్ పోకాల వినయ్ నక్క నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి వేడుకలు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మేయర్ పునుకొల్లు నీరజ శ్రేణులతో కలిసి డా వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత నాయకుడు దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు ఈ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలని అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్రాన్ని పరిపాలించినారు అదేవిధంగా ఒకపక్క సంక్షేమాన్ని మరోపక్క రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్ళలో భావించి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో



చిరస్థాయిగా నిలిచిపోయినారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్టీ కోసం నిరంతరం శ్రమించే ఆయన యువజన కాంగ్రెస్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా ఎదిగిన విధానం అతని క్రమశిక్షణ నిబద్ధత దీనివల్ల ఆయన పెద్ద నాయకుడుగా ఎదిగి రాష్ట్రంలో సుస్థిరమైన పరిపాలన అందించి ప్రజలు మన్ననలు పొందిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేసినారు ,మనం అందరం వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడవడమే మన మనమిచ్చే ఘన నివాళులు అని అన్నారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల , సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,నగర అనుబంధ సంఘ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్,దేవత్ శంకర్ నాయక్, బాణాల లక్ష్మణ్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జాకీర్ హుస్సేన్,లింగాల రవికుమార్,కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు,జహీర్ భాయ్, రజ్జీ, గద్దం వెంకటయ్య,తూములూరి లక్ష్మీ నరసింహారావు, పర్వత శ్రీనివాస్,హరినాథ్, శ్రీనివాస్, నల్లపు శ్రీనివాస్,యూసఫ్,రమణ,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ,అన్నపూర్ణ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చేయూతగా కొనకళ్ళ సుధారాణి.

## సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ.

సత్తుపల్లి జూలై8(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని గంగారం ప్రాథమిక పాఠశాలలో,పాకలగూడెం మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థుల కు ప్లేట్లు గ్లాసులు పంపిణీ పేద విద్యార్థులకు చేయూత అందించాలని పట్టణానికి చెందిన సుధా



హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి అన్నారు. మంగళవారం ఆమె గంగారం లోని ప్రాథమిక పాఠశాలలో, పాకల గూడెం మండల పరిషత్ పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు,పంపిణీ చేశారు. అలాగే రెండు రెండు పాఠశాలల్లోనూ మొక్కలు నాటి మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, అప్పుడే వారు చదువులో రాణింగలుగుతారని సుధారాణి అన్నారు. విద్యను మించింది ఏదీ లేదని, పేదరికం వల్ల ఏ ఒక్కరూ చదువుకు దూరం కావొద్దన్నారు.ఈ కార్యక్రమంలో గంగారం ప్రధానోపాధ్యాయురాలు నాగమణి ఉపాధ్యాయులు రామకృష్ణ,జయ, లావణ్య, పాకల గూడెం పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, ఇంద్రారెడ్డి, వీరన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారికంగా ప్రకటించాలి %-% భూక్యా సీతారాం నాయక్

పాల్వంచ (టౌన్), జులై. 8. (ప్రజాజ్యోతి)

బంజారాల ఆరాధ్య దైవం, హిందూ ధర్మ గొప్పతనాన్ని బంజారా సామాజిక సముదాయానికి తెలియజేసిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారంగా నిర్వహించాలని కోరుతూ,



భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ గారి ఆధ్వర్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాం నాయక్ గారు కరీంనగర్‌లోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని బంజారా ముఖ్య నాయకులతో కలిసి ఈ రోజు క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించాలనే అంశం ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గారి పరిశీలనలో ఉన్నదని వివరించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి, త్వరితగతిన నిర్ణయం తీసుకునేలా సహకరించాలని బండి సంజయ్ గారిని కోరారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన బండి సంజయ్ గారు, త్వరలోనే అమిత్ షా గారితో ఈ అంశంపై చర్చించి బంజారా సోదరులకు శుభవార్త అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# మైనార్టీల సమస్యల పరిష్కరించాలి

## ఖాళీగా ఉన్న ఉర్దు టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

## మంత్రి అడ్లూరిని కలిసిన పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక మైనార్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీసీసి సభ్యులు,ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కోరారు. ఈ మేరకు అంబేద్కర్ సచివాలయంలో ఆ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ 24/%=జ-1/–%  డి ఎస్ సి,2024 ద్వారా డి ఎస్ సి ద్వారా 1183 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అందులో భాగంగా ప్రభుత్వం 29.02.2024 నంబరు అయితే, శిక్షణ పొందిన ఉర్దూ ఉపాధ్యాయ పోస్టుల 523 పోస్టులు భర్తీ చేసింది. మిగిలిన 672 పోస్టులను గత 16 సంవత్సరాలుగా ఖాళీగాఉన్నాయని.. వాటిని భర్తీ చేయాలని కోరారు. వీటిని భర్తీ చేయకపోవడంతో ఉర్దూ మీడియం విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వివరించారు.అంతేకాక ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాల నుండి ఉర్దూ మీడియం శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత ఉందని మంత్రికి జీవేద్ చెప్పారు. ఒక్క ఉర్దూ మీడియం టీచర్ పోస్టులు మినహా తెలుగు,ఇంగ్లీష్,హిందీ,కన్నడ మరియు మరాఠీ వంటి ఇతర



మాధ్యమాలకు చెందిన 10,000 కి పైగా నోటిఫైడ్ టీచర్ పోస్టులు పూర్తిగా భర్తీ చేవారని చెప్పారు.ఈ విషయంలో, ఉరు మీడియం ట్రైన్డ్ టీచర్ల వాస్తవ సమస్యను దయచేసి పరిశీలించి, ఖాళీగా ఉన్న 672 ఉర్దూ మీడియం టీచర్ పోస్టుల నియామకానికి వీలైనంత త్వరగా సాధారణీకరించడానికి (డి-రిజర్వ్) అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.అంతేకాక విదేశాల్లో చదువకునే విద్యార్థులకు ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ లోన్స్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు.మంత్రిని కలిసిన మహమ్మద్ జావేద్ అబ్దుల్ హఫీజ్,బషీర్, సమీర సుల్తానా,అన్వర్, ఫాతిమా, నిషా సభా, అస్మా తబస్సుం, ఫహిమిదా బేగం., అహ్మదీ బేగం,తదితరులున్నారు.3

# ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు... పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి.

## మున్సిపల్ కార్మికుల తో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే.

సత్తుపల్లి జూలై8(ప్రజా జ్యోతి).

మాజీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పట్టణంలోని శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.



మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిరుపేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పరిపాలన అందించారని అన్నారు. 108, ఆరోగ్యశ్రీ వంటి బృహత్రమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పరిపాలనలోనే అభివృద్ధి, సంక్షేమానికి నోచుకున్నారని తెలియజేశారు. ఆయన జయంతి వేడుకలు సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి కష్టాలు, నష్టాలు,ఎలా ఉన్నాయి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా,అండగా ఇక్కడ నేనున్నాను, రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి ఉన్నాడు, ఆ ధైర్య పడవద్దు లోకల్ గా అండదండ గా ఉంటాము ఎవరు ఎటువంటి ఇబ్బంది పడనవసరం లేదని అన్నారు. పారిశుధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు ,కమల్ పాషా,రఫీ,గఫర్,రామారావు షరీఫ, దూదిపాళ్ల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే పండుగ సీత్లా భవాని

## గిరిజన తండాలలో పండగ సంబురాలు

రఘునాథపాలెం ప్రజా జ్యోతి

రఘునాథపాలెం మండల పాపటపల్లి,బాధ్యతండ పలు గ్రామాల లో మంగళవారం సీతా భవాని పండుగ వేడుకలను బంజారాలు ఘనంగా



నిర్వహించారు. గిరిజనులు పశు రక్షణ కోసం, వసంత కాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంట లు బాగా పండాలని, ప్రాచీన కాలం నుండి జరుపుకునే పండగే ఈ సీత్ల భవాని పండ గ. ఈ వేడుకను గోర్ బంజారాలు ప్రత్యేక భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వర్షాకాలం మొదలు కాగానే తండాలలో పశువులు వం దల సంఖ్యలో మరణించేవి. జ్వరం, విరోచ నాల వంటి వ్యాధులతో బాధపడుతూ మేత లు తినకుండా పశు వులు ప్రాణాలు కోల్పో యేవి. ఈ జబ్బులను గిరిజనులు అప్పట్లో లా లి గాలి కుంటు వ్యాధులు అని పిలిచే వారు. అ ప్పుడు గిరిజన పెద్దల కలలోకి వ చ్చి సీత్ల భవాని మాత వచ్చి, పశు సంపద మరణిస్తూ బాధపడుతున్న తరుణంలో పూ ర్వం ఒక గిరిజన పెద్ద ఏడుగురు దేవతలలో దేవత కనిపించి చిన్నదైన సీతా భవాని దేవ త కనిపించి, తనను పూజిస్తే పశుసంపద ద క్కుతుందని చెప్పడంతో, అప్పటినుండి గిరిజ న తండాలలో ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఊరి బయట పొలిమేర వద్ద ఏడుగురు దేవ తా విగ్రహాలను కూర్చుండబెట్టి, ఎదురుగా కొంత దూరంలో లుంకిడియ ప్రతిమను ఏ ర్పాటు చేస్తారు. గ్రామంలోని కన్నెపిల్లలు తె చ్చే బెల్లంతో తయారుచేసిన పాయసం, పప్పు ధాన్యాలతో నానబెట్టిన గుగ్గిళ్ళు, పలు రకాల వస్తువులతో నైవేద్యాన్ని సమర్పిస్తారు. గ్రామ స్తులు మేళ తాళాలతో నృత్యాలు చేస్తూ, గొర్రె పొట్టేలను, కోళ్లను అమ్మవార్లకు బలి ఇస్తా రు. వాటి పేగులను ఏడుగురు దేవతల ప్రతి మల వద్ద నుండి లుంకిడియా ప్రతిమ వర కు పరుస్తారు. వాటి మీద నుండి గిరిజనుల పశువులను దాటిస్తారు. దాటించే సమయం లో పశువుల రక్తంలో గుగ్గిళ్ళను కలిపి, ఆ ప శువులపై చల్లుతారు. అదే విధంగా మండ లంలోని పలు గిరిజన తండాలలో సీత్లా భవాని పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ కోటేష్, బోడ వీరన్న, తెలంగాణ గిరిజన సమైక్య ఖమ్మం జిల్లా కార్యదర్శి, హనుమ, బోడ రమేష్ భాస్కర్, భూక్య నరసింహ, రాంబాబు రామకృష్ణ, బానోత్ భాస్కర్ శ్రీను రాంబాబు సుధాకర్, దుప్పటి నగేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

భద్రాచలం టౌన్, జులై 8(ప్రజాజ్యోతి):

భద్రాచలం: పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐటిడిఏ ఏఓ రాంబాబు కి వినతిపత్రం



అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8,158 వేల కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు ఉన్నత చదువులకి వెళ్లకుండా నష్టపోతున్నారని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాలేజీలు సర్టిఫికెట్లు విద్యార్థులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సర్టిఫికెట్ల కోసం కాలేజీల యజమాన్యం డబ్బులు డిమాండ్ చేస్తూ విద్యార్థులను వేధిస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించలేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర,దేవా, మహేష్,రంజిత్, సాగర్,సురేష్ కుమార్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ఇల్లందు, జులై 8, ప్రజాజ్యోతి:

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్ లోని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ఆర్ పేదల పాలిట పెన్నిధి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ గృహాలు నిర్మించిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది పేదలకు దేవుడయ్యారన్నారు.



ఈ కార్యక్రమంలో హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ కౌన్సిలర్లు సయ్యద్ అజామ్, అంకెపాక నవీన్, నాయకులు యండి. జాఫర్, సుదర్శన్ కోరి, ఇమామ్, ఎల్ కృష్ణ. జెట్టి కిషోర్, వచ్చా వెంకన్న, ఎనగంటి శ్రీను, గుండంపల్లి సతీష్, పందిళ్ళ వెంకన్న, సాతెల్ల యాదగిరి, మల్లేశ్వరి, చెంచమ్మ, సలీమ్, కుమ్మరి కోటయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిలివర్ చర్చ్ 10వ వార్షికోత్సవ వేడుకలు.

సత్తుపల్లి జూలై8(ప్రజా జ్యోతి).

పట్టణంలోని సిద్ధారం రోడ్డు లో గల బిలీవర్స్ చర్చ్ 10వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆలయంలో పాస్టర్ నందికోల యాకోబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ భక్తులు పాటలతోటి,ప్రార్థనలు చేసి కేకు కట్ చేశారు. అనంతరం చర్చిలో ఏర్పాటు చేసిన భోజనాలను అందరూ కలిసికట్టుగా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అనూష,కుమారి,జ్యోతి, మురళీకృష్ణ,సునీత తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితా పక్కాగా ఉండాలి

### - అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

రాయపోల్ జులై 8 ప్రజా జ్యోతి: తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా ఓటర్ జాబితా తయారు చేయాలని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ రైతు వేదికలో దౌల్తాబాద్, రాయపోల్ బిఎల్ వోల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఓటర్ నమోదు పై అవగాహన కల్పించారు. అనంతరం గోవిందాపూర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, దౌల్తాబాద్ పిహెచ్ సీ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల





పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. మృతుల తొలగింపు, సవరణ, కొత్త ఓటర్లు ఎలా నమోదు చేయాలి తదితర అంశాలను వినియోగించాల్సిన ఫారాలను క్షుణ్ణంగా వివరించారు.మహాత్మా గాంధీ గురుకుల పాఠశాల, ప్రాథమిక పాఠశాలల తరగతి గదుల్లోకి వెళ్లి చదువులు ఎలా సాగుతున్నాయని విద్యార్థులను అడిగి భోజనాల తీరును పరిశీలించారు. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్యానికి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సీజన్లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. అంతకుముందు అంగన్వాడి చిన్నారులతో కూర్చొని పౌష్టికాహారం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోవిందాపూర్ లో వన మహోత్సవంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి లింగస్వామి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసిల్దార్ చంద్రశేఖర రావు, మండల విద్యాధికారి కనకరాజు, ప్రిన్సిపల్ స్వప్న, ఎంపీవో గఫూర్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం వేధింపులు, వివాహిత హత్యా కేసులో నిందితుడికి జీవిత ఖైదు

ధారూర్ జులై 08(ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 16/2012, సెక్షన్లు 498 (ఎ), 302 కింద నమోదైన కేసులో నిందితుడు పిచ్చకుంట్ల చంద్రయ్యకు వికారాబాద్ జిల్లా గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ డా.ఎస్. శ్రీనివాస్ రెడ్డి, మంగళవారం జీవిత ఖైదుతో పాటు రూ. 7,000/-జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపిఎస్.వెల్లడించారు.అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.అవుసుపల్లి గ్రామస్తురాలైన పిచ్చకుంట్ల నాగమణి చెల్లెలు అయిన కవితకు అవుసుపల్లి అదే గ్రామనికి చెందిన పిచ్చకుంట్ల చంద్రయ్యతో 2008 సంవత్సరం లో వివాహం జరిగింది.పెళ్లి సమయంలో కవిత తల్లిదండ్రులు రూ. 1,00,000/- నగదు, 3 తులాల బంగారం,ఇతర వస్తువులను కట్నంగా ఇచ్చారు.వివాహం జరిగిన మొదటి రెండు సంవత్సరాలు కవిత కాపురం సజావుగా సాగింది.అయితే,ఆ తర్వాత కవిత భర్త పిచ్చకుంట్ల చంద్రయ్య తాగుడుకు బానిసై కవితను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. అంతేకాకుండా,కవిత తల్లిదండ్రుల వద్ద నుండి అదనంగా రూ.50,000/- కట్నం తీసుకురావాలని వేధించేవాడు.తేదీ 03-03-2012న రాత్రి 7:30 గంటలకు కవిత భర్త కంపెనీలో కూలి పని ముగించుకొని ఇంటికి వచ్చి,"రూ. 50,000/- అదనపు కట్నం ఎందుకు మీ తల్లిదండ్రుల వద్ద నుండి తేలేదని"కవితను తిడుతూ కర్రతో కొట్టాడు.ఈ వేధింపులను భరించలేక కవిత ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. మంటల బాధను భరించలేక ఇంట్లో నుండి బయటికి పరుగులు తీయగా,పక్కనే ఉన్న పి. అంజలమ్మ,లక్ష్మయ్యలు మంటలను ఆర్పినట్లు



ఫిర్యాదు రావడంతో అప్పటి ఎస్ఐ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం మృతురాలు కవిత మృతురాలు కాలిన గాయాలతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది.ఇట్టి కేసులో దర్యాప్తు అధికారులు తమ దర్యాప్తు అనంతరం నిందితుడు పైన 498 (ఎ),302 ఐపీసీ సెక్షన్ ల ప్రకారం కేసును మార్చడం జరిగింది.రెండవ దర్యాప్తు అధికారిని అప్పటి వికారాబాద్ డిఎస్పి కె.చౌదేశ్వరి,దర్యాప్తు పూర్తి చేసి గౌరవ జిల్లా జడ్జ్ నందు చార్జ్ షీట్ సమర్పించగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా.ఎస్.శ్రీనివాస్ రెడ్డి,వాదోపవాదనలు విన్న తర్వాత నిందితునికి మంగళవారం శిక్ష విధించడం జరిగింది.ఈ కేసులో నిందితుడి పిచ్చకుంట్ల చంద్రయ్య కి శిక్ష పడే విధంగా కృషి చేసిన మొదటి దర్యాప్తు అధికారి ఐఓ అప్పటి ఎస్ఐ ఎం.రమేష్,రెండవ దర్యాప్తు అధికారి ఐఓ కె.చౌదేశ్వరి, అప్పటి వికారాబాద్,డిఎస్పి,ప్రస్తుతం ఎస్పి.కర్నూల్ విజిలెన్స్ డిపార్ట్మెంట్,ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిపి,పి.సుధాకర్ రెడ్డి,ప్రస్తుత సిఐ.ధారూర్ సర్కిల్ %ఁ% బ్రీఫింగ్ ఆఫీసర్ సి.హెచ్.రఘురామ్, ప్రస్తుత ధారూర్ ఎస్ఐ బి. అనిత,సిడిఓ.కోర్ట్ కానిస్టేబుల్ జె.శంకర్,లైసన్ ఆఫీసర్ బి. వీరన్న ఎస్ఐ.అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరిగిందని, మహిళలపై జరిగే హింస పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపిఎస్. స్పష్టం చేశారు.

## మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జులై 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి): రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు



పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. అంతేకాక రోగులకు వారి సహాయకులకు, బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల కూడా ఆమె అభినందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు,సిబ్బంది ఇలాగే మంచి వైద్య సేవలు అందించాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవాని తో ఆమె మాట్లాడి గత నెల ఎన్ని కాన్పులు చేశారని అడగగా....? రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాక మంగళవారం డాక్టర్ భవాని రోగులకు ఆరోగ్య విద్య పై అవగాహన కల్పిస్తుండగా, రోగులతో పాటు, వారి భర్త లు,బంధువులు కూడా ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం పట్ల డాక్టర్ భవాని ని కలెక్టర్ అభినందించారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించి మొక్కలు నాటేందుకు డాక్టర్ చర్యలు తీసుకుంటుండడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాగే విధులు నిర్వహించాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కేజీబీవీని సందర్శించి కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, తదితర సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. కాగా టాయిలెట్ సమస్యను, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి



తీసుకురాగా వాటిపై నివేదిక పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస శర్మను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులన్నింటిని ఆగస్ 14 లోగా పరిష్కరించాలని తహసిల్దార్ జి. దేవసింగ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ఎం పి ఓ ఝాన్సీ, ఆర్ఐ విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి , జులై 8 ,( ప్రజాజ్యోతి ). ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష



అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇసుక లభ్యత, వివిధ నిర్మాణాలకు ఇసుక సేకరణ, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, భూ భారతి చట్టం, సిఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు వివిధ ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమగు ఇసుక అంచనా అవసరాల నివేదికలను పంపాలన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక బజార్ లను ఏర్పాటు చేసి, ఆన్ లైన్ విధానంలో విక్రయాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ఇసుక విక్రయాల విధానం అమలుతో ఇసుక సేకరణలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. దీనికి సంబంధించి ఇసుక నిల్వ ఉంచుటకు తహసిల్దార్లు స్థలాలను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ నిర్మాణాలలో వినియోగించే గ్రానైట్, ఇతర మెటీరియల్ సేకరణకు జీరో పర్మిట్ విధానాన్ని అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. జీరో పర్మిట్ అర్హత పొందేందుకు సంబంధిత గుత్తేదార్లు తప్పనిసరిగా ఎండిఎల్ లైసెన్సు పొందాలన్నారు. ఈ విధానంలో ప్రభుత్వం అనుమతించిన క్వారీల నుంచే నిర్మాణ ముడి పదార్థాలు పొందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కొరకు అవసరమగు ఇసుకను లభ్యంగా ఉంచుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ప్రత్యేకించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాల కోసం అదనపు ఇసుక రీచ్ లను గుర్తించాలని తెలిపారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో ఇసుక ధరలు నియంత్రణలో ఉంచాలన్నారు. అనంతరం భూభారతి చట్టం అమలుపై తహసీల్దారులతో సమీక్షించారు. మండలాల వారిగా భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, పూర్తి చేసిన ఆన్ లైన్ ప్రక్రియ, జారీ చేసిన నోటీసులు, పరిష్కరించిన భూ సమస్యల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే భూ సమస్యల దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. తమ స్థాయిలో త్వరిత గతిన పరిష్కరించదగ్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని



పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారం ఓటిపి, ఈ కేవైసి ప్రక్రియ చేయడం కొరకు అర్జీదారులకు ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పూర్తిచేసిన, మిగిలి ఉన్న సిఎంఆర్ ప్రక్రియ కు సంబంధించి వివరాలను మిల్లుల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీ వెనుకబడి ఉన్న మిల్లర్లకు నోటీసులు జారీ చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని స్పష్టం చేశారు. మిల్లర్ల ఆస్తులను జప్తు చేసి, వేలం వేయాలని తెలిపారు.రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మండలాల వారిగా రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల పౌర సేవల ధృవీకరణ పత్రాల జారీలో ఆలస్యం చేయకూడదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించి, పై స్థాయికి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఏడి మైన్స్, జియాలజి రవీందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, భూగర్భజలాల శాఖ అధికారి శ్రీనివాస బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్ , మేనేజర్ సుధాకర్, తహసిల్దార్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం


### సూర్యుని చుట్టూ ఇంద్రధనస్సు వలయం

### పట్టణవాసులను కనువిందు చేసిన హాలో దృశ్యం

జడ్చర్ల, జూలై 8 (ప్రజా జ్యోతి): సూర్యుని చుట్టూ ఇంద్రధనస్సు.. కనువిందు చేసిన హాలో! ఆకాశంలో



అందరినీ అలరించిన అద్భుత దృశ్యం నేడు మంగళవారం జడ్చర్ల లో కనిపించింది. సూర్యుడు ప్రకాశవంతంగా వెలిగిపోతుంటే.. దాని చుట్టూ సూర్యుని తేజస్సును డామినేట్ చేస్తూ సప్తవర్ణాల రింగ్ వలయాకారంలో మెరిసిపోతూ కనువిందు చేసింది. ఈ దృశ్యాన్ని జడ్చర్ల పట్టణ ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ తమ చారవాణిలో బంధించారు. అయితే సూర్యుడి చుట్టూ ఇలా వలయాలు కనిపించడాన్ని సూర్యుని హాలోగా పేర్కొంటారని. హాలో అనేది సూర్యుడు లేదా చంద్రుడి నుండి 22-డిగ్రీల కాంతి వలయం. ఇది షట్కోణ మంచు స్ఫటికాలతో ఏర్పడే అత్యంత సాధారణమైన కాంతి కారకం. మేఘాలలో మిలియన్ల చిన్న మంచు స్ఫటికాలు ఉంటాయి. ఇవి వృత్తాకార ఇంద్రధనస్సు రింగ్ ముద్రను ఇవ్వడానికి కాంతిని వక్రీకరిస్తాయి. కాంతిని విభజించి ప్రతిబింబిస్తాయి. హాలో కనిపించాలంటే, స్ఫటికాలు మీ కంటికి సంబంధించి ఓరియెంటెడ్ స్థానం కలిగి ఉండాలి మంచు స్ఫటికాల గుండా వెళుతున్నప్పుడు కాంతి రెండు వక్రీభవనాలకు లోనవుతుంది. సంభవించే వంపు మంచు క్రిస్టల్ యొక్క వ్యాసంపై ఆధారపడి ఉంటుంది. 22-డిగ్రీల హాలోలో మంచు క్రిస్టల్ యొక్క ఒక వైపు నుండి కాంతి ప్రవేశిస్తుంది మరియు మరొక మార్గం ద్వారా బయటకు వస్తుంది. అయితే శతక్కన ఆకారంలో ఉండే నీటి బిందువుల ద్వారా కాంతి ప్రయాణించినప్పుడు అది వక్రీ భవనం కాంతి యువజనతో పాటు పరవర్తనం చెంది మెర్వడం వల్ల ఇలాంటి వృత్తాలు కనిపిస్తాయని ఇంద్రధనస్సు ఏర్పడే మాదిరిగానే ఇవి సూర్యుడి చుట్టూ లేదా చంద్రుడి చుట్టూ ఏర్పడుతుంటాయని స్థానిక వాతావరణ మార్పుల దృష్ట్యా ఒక్కో ప్రదేశంలో సమయంలో ఇవి



కనిపిస్తుంటాయని సాధారణ సమయంలో మంచు పడుతున్న సమయంలోను ఇలాంటి వృత్తాలు గమనించవచ్చని ఇంద్రధనస్సుతో పోలిస్తే ఇవి ఆకాశంలో ఎక్కువ రోజులు కనిపిస్తూ కనులకు కనువిందు చేస్తాయని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.

## రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు- ప్రకటించారు. రైల్ రోకో కేవలం -ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కవిత మాట్లాడారు.

## అంబేద్కర్ భావజాలం పైన కుట్రలో భాగంగా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం: మంచన పల్లి శ్రీనివాస్

పరిగి, జూలై 08 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 5 న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులను వెంటనే అరెస్టు చెయ్యాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయులు, జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత మంచన పల్లి శ్రీనివాస్ అన్నారు. ఇట్టి విషయంలో నిందుతులను వెంటనే అరెస్టు చేసి చట్టం ప్రకారం శిక్షించాలని, ఎంతటి వారైనా వెంటనే అరెస్ట్ చేయాలని, లేని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ



కలసి వచ్చే సంఘాలతో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, ఈ దేశంలో ప్రతి ఒక్కరికి హక్కులను, ఈ దేశంలో ప్రతి సమస్యకూ పరిష్కారం చూపి, ఈ రోజు రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేసుకునే విధంగా మనకు రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, కేవలం ఒక్క దళితుడనే కారణంగా కొందరు మనువదులు అంబేద్కర్ భావజాలం పైన కుట్రలో భాగంగా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారని అన్నారు. ఇకనైనా ఈ కుట్రలను అంబేద్కర్ వాదులు కనీ పెట్టె పనిచేయాలని, ఈ దుర్మార్గానికి పలుపడిన వారిని వెంటనే అరెస్టు చేసి వారి పైన ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం శిక్షించాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహాలపై దాడి ఇది మొదటి సారి కాదు, ఎక్కడ అంబేద్కర్ భావజాలం వున్న అక్కడ దాడి జరుగుతూనే వుందని అన్నారు. జాతీయ నాయకుల విగ్రహాల పై దాడి చేసిన వెంటనే మహిళలకు పోక్సో, నిర్భయ, ఎస్సీ, ఎస్టీ, చట్టం తరహాలో ఒక్క బలమైన చట్టం ప్రభుత్వం తీసుకురావాలని, అందుకోసం ప్రతీ ఒక్క సంఘం, పార్టీ లు పోరాటం చెయ్యాలని దీనికి రాష్ట్ర వ్యాప్తంగా అందరితో కలసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని మంచన పల్లి శ్రీనివాస్ అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967